VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
EDUCATION IN AUSTRALIA AAERI MEMBER QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

సంపుటి: 3 సంచిక: 349, పేజీలు - 08
శుక్రవారం, ఏప్రిల్ 5, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## కారు.. సారు.. బేజారు

పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. అయితే తెలంగాణలో బీఆర్ఎస్ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. సుమారు పదేళ్లు అధికారంలో ఉన్న గులాబీ పార్టీ ఇప్పుడు గడ్డు పరిస్థితి ఎదుర్కొంటోంది. జాతీయ పార్టీలకు దీటుగా గులాబీ బాస్ కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించినా ఎన్నికల నాటికి ఎవరు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలై పక్షం రోజులైంది. మరో పది రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. ఈ క్రమంలో రెండు రాష్ట్రాల్లో రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. ఎన్నికల్లో గెలుపు కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు వ్యూహరచన చేస్తున్నాయి.

బరిలో ఉంటారో ఎవరు తప్పుకుంటారో తెలియని పరిస్థితి నెలకొంది. మరోవైపు గులాబీ నేతలు వరుసగా పార్టీని వీడుతున్నారు. సిట్టింగ్ ఎంపీలు ముగ్గురు ఇప్పటికే పార్టీ మారగా, తాజాగా ఇద్దరు ఎమ్మెల్యేలు అఫీషియల్‌గా పార్టీ వీడారు. మరికొందరు అధికార కాంగ్రెస్ పరోక్షంగా మద్దతు తెలుపుతున్నారు. ఈ క్రమంలో లోక్‌సభ ఎన్నికలు గులాబీ పార్టీకి సవాల్‌గా మారాయి.




**నాడే సారు.. కారు.. కేంద్రంలో సర్కారు..**

2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో అప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సారు, కారు, కేంద్రంలో సర్కారు నినాదంతో ముందుకు వెళ్లింది. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ఆరు నెలలకే లోక్‌సభ ఎన్నికలు జరిగినా ప్రజలు బీఆర్ఎస్‌ను విశ్వసించలేదు. లోక్‌సభ ఎన్నికల్లో 16 సీట్లు గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్న గులాబీ పార్టీని కేవలం 9 సీట్లకే పరిమితం చేశారు. అనూహ్యంగా బీజేపీకి 4, కాంగ్రెస్‌కు 3 సీట్లు కట్టబెట్టారు.

**ఇప్పుడు బేజారు..**

అసెంబ్లీ ఎన్నిల్లో ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కట్టారు. దీంతో లోక్‌సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ ఎవరూ ఊహించని పరిస్థితి ఎదుర్కొంటోంది. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ టికెట్ కోసం నేతలు పోటీ పడ్డారు. ఇప్పుడు టికెట్ పిలిచి ఇచ్చినా పోటీకి నేతలు

6లో ▶

## కేజ్రీవాల్‌కు భారీ ఊరట

### - పిటిషన్ కొట్టేసిన ఢిల్లీ కోర్టు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ ముఖ్యమంత్రి పదవి నుంచి అరవింద్ కేజ్రీవాల్‌ను తొలగించాలని దాఖలైన పిటిషన్లను విచారణ జరిపేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. దీంతో ఢిల్లీ ప్రభుత్వానికి, ఆప్ నేతలకు మరీ ముఖ్యంగా కేజ్రీవాల్‌కు భారీ ఉపశమనం లభించింది. అరెస్ట్ అయి జైలుకు వెళ్లినా జైలు నుంచే ఢిల్లీ పరిపాలనను కేజ్రీవాలే చూస్తారని ఇప్పటికే ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు ముక్త కంఠంతో చెబుతుండగా అలా కుదరదు అనే వాదనలు వినిపించాయి. ఈ క్రమంలోనే కొందరు వ్యక్తులు ఏకంగా ఢిల్లీ హైకోర్టులోనే పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్లను విచారణ చేసేందుకు అంగీకరించని ఢిల్లీ హైకోర్టు అలాంటి విషయాల్లో జోక్యం చేసుకోలేమని పేర్కొంది. దీంతో ఢిల్లీ సీఎంగా కేజ్రీవాల్ కొనసాగుతారా

6లో ▶

## ఫీజుల నియంత్రకు కొత్త చట్టం.?

### - రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సంచలన నిర్ణయాలతో దూసుకుపోతున్న సీఎం రేవంత్ రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. తెలంగాణలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై కొరడా ఝుళిపించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైంది. పెరుగుతున్న ఫీజులపై తల్లిదండ్రుల నుంచి ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు తలెత్తటంతో ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించింది సర్కార్. తెలంగాణలో కార్పొరేట్ కాలేజీలు ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తుండటంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. ఫీజుల పేరుతో విద్యార్థులను వేధింపులకు గురి చేయడంతో గతంలో పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం

6లో ▶

## దేశ భద్రతకే ప్రమాదం

### - బీఆర్ఎస్ ప్రభుత్వంపై భట్టి విక్రమార్క ఫైర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఫోన్ ట్యాపింగ్‌తో దేశ భద్రతకు ప్రమాదం తెచ్చారని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. దేశ భద్రతకు వాడాల్సిన కమ్యూనికేషన్‌ను గత పాలకులు వ్యక్తిగతంగా వినియోగించారని మండిపడ్డారు. ఈ వ్యవహారంపై పద్ధతి ప్రకారం చర్యలు

6లో ▶

## ఈ కిచిడీ మేనిఫెస్టోతో మేం పోటీపడాలనుకోవడంలేదు

- తిరుపతి జిల్లాలో సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర
- నాయుడుపేటలో భారీ బహిరంగ సభ
- చంద్రబాబు వల్లే 31 మంది అవ్వాతాతలు ప్రాణాలు కోల్పోయారన్న జగన్
- జూన్ 4న మళ్లీ వచ్చేది మీ బిడ్డ ప్రభుత్వమేనని వెల్లడి



**తిరుపతి (ప్రశ్న న్యూస్)** 14 ఏళ్లు సీఎంగా చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు పేరు చెబితే ఒక్క సంక్షేమ పథకం ఎవరికైనా గుర్తొస్తుందా.? అని సీఎం జగన్ ప్రశ్నించారు. తిరుపతి జిల్లా నాయుడుపేటలో గురువారం 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర సాగింది. సాయంత్రం బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. 'మరో 5 వారాల్లో ఎన్నికలనే మహా సంగ్రామం జరగనుంది. ప్రతీ వర్గానికి మంచి చేసే మనం మోసం చేసే చంద్రబాబు కూటమి తలపడుతున్నాం. ఇవి ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు కావు. పేద,

6లో ▶



## కవిత బెయిల్ పరీక్ష

### - బెయిల్ పై తీర్పు రిజర్వ్




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీ లాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటూ ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్ పై గురువారం రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఏప్రిల్ 8వ తేదీ సోమవారం రోజున ఉదయం 10:30 కు తీర్పును వెల్లడిస్తామని పేర్కొంది. తన చిన్న కుమారుడు పరీక్షల కారణంగా ఏప్రిల్ 16వరకు బెయిల్ ఇవ్వాలని కవిత దాఖలు చేసిన మధ్యంతర

6లో ▶

## ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారు

### - జగన్ శవరాజకీయాలు చేస్తున్నారన్న చంద్రబాబు



**తూ. గోదావరి (ప్రశ్న న్యూస్)** సీఎం జగన్ విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గాల్లో గురువారం నిర్వహించిన 'ప్రజాగళం' సభల్లో ఆయన ప్రసంగించారు. ఐదేళ్లలో రాష్ట్ర ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని ధ్వజమెత్తారు. వైసీపీ డీఎన్ఏలోనే శవ రాజకీయం ఉందని రక్తంలో మునిగిన ఆ పార్టీకి ఓట్లు వెయ్యొద్దని అతని తల్లి చెల్లి కోరుతున్నారని అన్నారు. హత్యలు, శవ రాజకీయాలు చేసే వారు ప్రజలకు కావాలా.? అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని, ప్రజల ప్రయోజనాలు కాపాడుకోవడానికే

6లో ▶

## ఎమ్మెల్యేల కొనుగోలు కేసుకు మూలం ట్యాపింగ్

### - రాధాకిషన్ రావు నేతృత్వంలోనే జరిగిందా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మునుగోడు ఉపఎన్నికల హడావుడిలో ఉన్న సమయంలో హైదరాబాద్ లో నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు వ్యక్తులను అరెస్టు చేసిన కేసులో సంచలన విషయం వెలుగు చూసింది. ఈ కేసుకు మూలం ఫోన్ ట్యాపింగేనని కస్టడీలో ఉన్న మాజీ డీసీపీ రాధాకిషన్ రావు చెప్పినట్లుగా తెలుస్తోంది.

6లో ▶

## గేటు మార్చిన కారు పార్టీ

- బీఆర్ఎస్ పరిస్థితికి కారణం కనిపెట్టిన కేసీఆర్
- వాస్తు దోషమే కారణమా?
- తెలంగాణా భవన్ లో వాస్తు మార్పులు
- వాస్తు మార్పులతో కేసీఆర్ కష్టాలు తీరుతాయా?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్ సభ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో రోజురోజుకు సమీకరణాలు మారిపోతున్నాయి. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన బీఆర్ఎస్ పార్టీ నుంచి కీలక నేతలంతా ఒక్కొక్కరిగా కాంగ్రెస్ పార్టీలో చేరిపోతున్నారు. దీంతో గులాబీ పార్టీ క్రమంగా తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతోంది. అయితే ఈ లోక్ సభ ఎన్నికల్లో అయినా కారు పార్టీ మళ్లీ వేగం పుంజుకుని సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతోంది. ఈ మేరకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే గులాబీ బాస్ కేసీఆర్ బాగా నమ్మే వాస్తు సిద్ధాంతాన్ని కూడా ఫాలో అవుతున్నాయి.

6లో ▶

## కాంగ్రెస్ ప్రభుత్వంలో సమైక్య రాష్ట్రం నాటి సంక్షోభం

### - సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో నేతన్నలపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష కట్టిందని పదేళ్ల తర్వాత సమైక్య రాష్ట్రం నాటి సంక్షోభం నెలకొందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఆయన గురువారం లేఖ రాశారు. చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోరా.? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ విధానాలు చేనేత పరిశ్రమను నమ్ముకున్న వాళ్ల బతుకులు ఆగమయ్యేలా ఉన్నాయని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డర్లు నిలిపేసిందని గతంలో మాదిరిగా వారికి చేతినిండా ఆర్డర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'బతుకమ్మ చీరలు ఆర్డర్ ఇవ్వాలి. 'చేనేతమిత్ర' వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టింది. గత ప్రభుత్వంపై కోపంతో నేతన్నల పొట్ట కొట్టొద్దు. చేనేత కార్మికుల ఆత్మహత్యలు అత్యంత బాధాకరం. వస్త్ర పరిశ్రమను ఆదుకోకుంటే సర్కారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.' అంటూ కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు.

**రోడ్డున పడ్డా ఆదుకోరా**

రాష్ట్రంలో నేతన్నలు

6లో ▶

# కెమికల్ కంపెనీ వల్ల

# చందాపూర్ గ్రామానికి వచ్చిన పరిస్థితి

## మా ఉసిరికపల్లి గ్రామానికి రావద్దు.అశోక్ సాదుల



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి గ్రామంలో "ఫెర్మాక్ బయో ప్రైవేట్ లిమిటెడ్" అనే కెమికల్ పరిశ్రమను నిర్మించడం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ యువ నాయకులు అశోక్ సాదుల తెలియజేశారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ ఈ కంపెనీకి సంబంధించి గ్రామ పంచాయతీ నుంచి మరియు హెచ్ఎండిఏ నుంచి ఎలాంటి అనుమతులు రాకుండానే అధికారుల మద్దతుతోని ఈ కంపెనీని యదేచ్ఛగా నిర్మించడం జరుగుతుంది. ఇందుకు సంబంధించి మేము గతంలో కలెక్టర్ కి, హెచ్ఎండిఎ అధికారులకు, కాలుష్య నియంత్రణ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఎవరు కూడా ఈ కంపెనీ పై చర్యలు తీసుకోవడం లేదు. ఇలా సరైన అనుమతులు లేని కంపెనీలు నడపడం వల్ల నిన్న హత్నూర మండలంలోని చందాపూర్ గ్రామంలో ఎస్ బి ఆర్గానిక్ పరిశ్రమలో రియాక్టర్స్ పేలి అగ్నిప్రమాదం సంభవించడం జరిగింది. దాదాపుగా ఈ అగ్ని ఆ కంపెనీ నుండి సుమారుగా ఐదు కిలోమీటర్ల దూరం వరకు ఎగసి పడింది. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. అలాగే 50 మందికి పైగా గాయపడడం జరిగింది. ఈ చందాపూర్ గ్రామానికి వచ్చిన పరిస్థితి మా గ్రామానికి రావద్దు అని మేము అధికారులను, కంపెనీ యాజమాన్యాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కెమికల్ ఫ్యాక్టరీకి మా ఉసిరికపల్లి గ్రామానికి మధ్య దూరం దాదాపుగా అర కిలోమీటర్ కంటే తక్కువ అంటే 300 మీటర్ల వరకు ఉంటుంది. ఈ ఫెర్మాకు బయో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కూడా ఆర్గానిక్ కు సంబంధించినదే రేపు రేపు ఈ ఎస్ బి కంపెనీ ఎలాగైతే పేలి అగ్ని ప్రమాదం సంభవించిందో రాబోయే రోజుల్లో మా గ్రామంలో కూడా ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా ఉన్నాయి. ఈ కంపెనీ నుండి వెలువడే కెమికల్స్ వల్ల గాలి కాలుష్యం, నీటి కాలుష్యం, పర్యావరణ కాలుష్యం అవుతుంది. చుట్టూ పచ్చని పంట పొలాలు పక్కనే గ్రామం అందులోని ప్రజలు, పశువులు అనారోగ్యం బారిన పడే అవకాశాలు చాలా ఉన్నాయి. కాబట్టి ఈ యొక్క కంపెనీ నిర్మాణాలను వెంటనే ఆపివేయాలని అధికారులకు కంపెనీ యజమాన్యానికి తెలియజేస్తున్నాము లేదంటే గ్రామ ప్రజలందరం ఏకమై కంపెనీ ఎదుట మహా ధర్నాకు దిగుతామని తెలియజేశారు.

# గడ్డం వంశీ కృష్ణను భారీ మెజారిటీతో గెలిపిస్తం.

## శ్రీధర్ బాబు సారథ్యంలో ఆయన గెలుపు ఖాయమని

## విలేకరుల సమావేశంలో రామగిరి

## ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్



**మంథని (ప్రశ్నన్యూస్ )** రామగిరి: రానున్న పార్లమెంట్ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తామని రామగిరి ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్ పేర్కొన్నారు. రామగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఈమేరకు వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్యరంలో ఆయన అండదండలతో, స్థానిక ప్రజాప్రతినిధుల, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సహాయ సహకారాలతో వంశీకృష్ణ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. గతంలో దివంగతనేత, పితృసమానులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి శ్రీపాదరావు ఆధ్యర్యంలో కాకా వెంకటస్వామిని పెద్ద పెల్లి పార్లమెంట్ నుండి గెలిపించుకున్నామని, శ్రీపాదరావుగారి హయాంలో వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అనేక సేవలు చేశారని గుర్తు చేశారు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల ప్రకారం ఆయన నేతృత్వంలో పెద్దపెల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణని భారీ మెజార్టీతో గెలిపించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు.

# గుండారం గేట్లు తెరిచి కిందికి నీటిని వదిలిన

## రామగిరి ఎంపీపీ ఆరేల్లి దేవక్క కొమురయ్య గౌడ్

## మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమాదేవి



**మంథని( ప్రశ్న న్యూస్ )** ఎండల తీవ్రత పెరిగి వరి పొలాలు ఎండిపోయే పరిస్థితులు వచ్చే అవకాశం ఉండటంతో ఐటిశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గుండారం రిజర్వాయర్ వద్ద స్థానిక ప్రజాప్రతినిధులు గేట్లు ఎత్తి డి83 కెనాల్ ద్వారా నీటిని దిగువకు విడుదల చేశారు. ఆయకట్టు పరిధిలోని చివరి గుంట వరకు పంట పొలాలన్నిటిని కాపాడాలని శ్రీధర్ బాబు సంబంధిత ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో గేట్లు తెరిచి నీళ్లు ఇవ్వడం జరిగినదని వారు పేర్కొన్నారు. సాగు నీరు అందక పొలాలు ఎండిపోతాయని రైతులెవరూ అధైర్యపడవద్దని., సాగు నీటి విషయంలో శ్రీధర్ బాబు ఎప్పటికప్పుడు అధికారులతో చర్చిస్తున్నారని., అవసరమైనప్పుడల్లా నీటి విడుదల కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణరెడ్డి, రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్, మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ,వైస్ ఛైర్మన్ శ్రీపతి బానయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు సురేందర్ రెడ్డి,బండారి ప్రసాద్ కుడుదల వెంకన్న మోహన్ యాదవ్ రామ్ రాజశేఖర్ మంథని నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ బర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బుద్ధార్తి బుచ్చన్న, రామగిరి మండల సోషల్ మీడియా ఇన్చార్జి సిద్ధం మురళీకృష్ణ, కలవచర్ల ఉపసర్పంచ్ కనకయ్య, మంథని మున్సిపల్ కౌన్సిలర్ నక్క శంకర్ వి కే రవి, చెవుల వినోద్, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్‌రావుకు బర్త్ డే

# శుభాకాంక్షలు తెలిపిన కేహెచ్ఆర్



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** సామాజిక కార్యకర్త బొల్లమల్ల నర్సింగ్‌రావు పుట్టినరోజు సందర్భంగా గురువారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డిని గాజులరామారంలో జరిగిన ఓ కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సింగ్‌ను హన్మంత్‌రెడ్డి శాలువాతో సత్కరించి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కేహెచ్ఆర్‌తో పాటు టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డి, నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్‌రెడ్డిలు నర్సింగ్‌కు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు.

# కారుణ్య సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

## - ప్రతీఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలి: డాక్టర్ ఎ. ఐ. రాజు



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** సమాజంలో ప్రతీ ఒక్కరూ సేవ చేసే గుణాన్ని అలవర్చుకోవాలని తద్వారా మనదేశాన్ని అద్భుతమైన, ఆదర్శవంతమైన దేశంగా తీర్చిదిద్దవచ్చని లింకా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ. ఐ రాజు తెలిపారు.



కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు ఆధ్వర్యంలో గురువారం నిజాంపేట్ బస్టాప్ సమీపంలో చలివేద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ రాజు ముఖ్య అతిథి విచ్చేసి డాక్టర్ దాసి నాగరాజుతో కలిసి చలివేంద్రంను ప్రారంభించారు. అనంతరం డాక్టర్ ఎ.ఐ రాజు, డాక్టర్ దాసి నాగరాజులు మాట్లాడుతూ మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని కారుణ్య వెల్ఫేర్ సొసైటీని అభినందించారు. మనం ఎంత సంపాదించినా కలగని ఆత్మసంతృప్తి సహాయం తీసుకెనే వారి కళ్ళలో కనిపిస్తుందని, దీనిని గమనించి ప్రజలందరూ సామాజిక స్పృహ కలిగి ఉండి ఎదుటి వారికి మనం చేతనైన సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని కోరారు. కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ద్వారా ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని, ప్రజలు ఈ చలివేంద్రంను ఉపయోగించుకుని స్వచ్ఛమైన నీరు, మజ్జిగ తదితర శీతల పానీయాలు సేవించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఝాన్సీరాణి, బిజెపి ఎన్ఎంసి ప్రధాన కార్యదర్శి భిక్షపతి యాదవ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్పల్లీ ఎఫ్ పి ఓ వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ధర్పల్లి(ప్రశ్నన్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామంలో ధర్పల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కో- ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అధ్యక్షులు జీర్ర మహిపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ జిర్రా మైపాల్ యాదవ్ మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండిస్తున్న పంటకు గిట్టుబాటు ధరలు పొందాలని సొసైటీ ఏర్పాటు చేసి దాని ఆధారంగా రైతులను ఏకతాటిపై నడిపిస్తూ ప్రతి రైతు లాభాల బాటలో నడవాలని రైతు పండించిన వరికి కనీస మద్దతు ధర వచ్చేలా చేశారుఇలాంటి కొనుగోలు కేంద్రాలను మండలం లో ఇంకా.ఎఫ్ పి ఒ అధ్వర్యంలో ఏర్పాటు చేసుకునేలాగా పై అధికారులు చర్యలు తీసుకోవాలని అప్పుడే ప్రతి రైతు కు లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. రైతులందరము ఒక గ్రూపుగా ఏర్పడి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.

ఈ కొనుగోలు కేంద్రంలోని ప్రతి రైతు అమ్మాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం 500 బోనస్ ఇస్తామని ప్రకటించింది ఇప్పుడు 500 బోనస్ కూడా ఇచ్చి రైతులను ఆదుకోవాలని పోయిన సీజన్ కంటే ఈసారి వరి పంట చాలా నీటి ఎద్దడికి గురై ఎండిపోయాయి రాత్రి అనక పగలనక కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చి రైతుల ను ఆదుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ జీర్రా మహిపాల్ యాదవ్, సీఈవో సుజాత, కోశాధికారి నల్ల పెంటన్న, శేఖర్ రెడ్డి, కర్క చిన్న బాల్రెడ్డి, లోకేష్ రెడ్డి, నాగెలి రఘుపతి, దొంతి చిన్న గంగారం, కొట్టాల నరేష్ గౌడ్, మంద గంగా నరసయ్య, చతుర్వేదం, మంద కృష్ణ, సైదలి, సవిన్, హరీష్, తుంపల్లి గంగారం, కుమ్మరి రాజన్న, తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన

## నిజాంపేట్ మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** నిజాంపేట్ కార్పొరేషన్ అభివృద్ధి దృష్ట్యా మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ కొలన్



హనుమంత్ రెడ్డిల ఆధ్వర్యంలో గురువారం నిజాంపేట్ మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి దంపతులు, పలువురు కార్పొరేటర్‌లు సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి దంపతులు, ఎన్ఎంసీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, ఇంద్రజిత్ రెడ్డి, ఊటుకూర్ సురేష్ రెడ్డి, రాజేశ్వరీ వెంగయ్య చౌదరీ దంపతులు, గంగెయ్యల శ్రీనివాస్ యాదవ్, ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్ దంపతులు, కో-ఆప్షన్ సభ్యురాలు వాణి స్టీఫెన్ పాల్, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు. అనంతరం మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరడం తమకు సంతోషంగా ఉందని, నిజాంపేట్ కార్పొరేషన్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి గెలుపుకోసం తామందరం కష్టపడి పనిచేస్తామని మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, టీపీసీసీ జెనరల్ సెక్రెటరీ నర్సారెడ్డి భూపతి రెడ్డి, నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇందిర ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఇంకా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో యువ నాయకులు కొలన్ అభిషేక్ రెడ్డి, మహిళా నాయకురాళ్లు సబిత జలంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, తలారి సాయి ముదిరాజ్, మహేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి, నాగ మల్లేష్, సురేందర్, ఆయా డివిజన్ల అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

# నిజాంపేట్‌లో కాంగ్రెస్ నాయకుల నిరసన జ్వాలలు

## - కొలన్ గోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** నిజాంపేట్ హనుమాన్ టెంపుల్ చౌరస్తాలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కొలన్ గోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. గోపాల్‌రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరవద్దని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బుధవారం నిజాంపేట్ మేయర్ కొలన్ నీలారెడ్డి భర్త కొలన్ గోపాల్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ అభిమాన నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిపై అనుచితంగా ఆరోపణలు, వ్యాఖ్యలు చేశారని, ఈ వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే కొలన్ శ్రీనివాస్‌రెడ్డికి క్షమాపణలు చెప్పాలని కేఎస్సార్‌కు సంఘీభావంగా తెలుపుతూ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ బాధ్యతలను భుజాన వేసుకుని నిజాంపేట్‌లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడేలా చేసిన నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి అని, అలాంటి నాయకుల సూచనలు, సలహాలు తీసుకోకుండా అధిష్టానం అవినీతి ఆరోపణలు ఉన్న వ్యక్తిని పార్టీలోకి తీసుకోవడం హేయమైన చర్య అని, కార్యకర్తల అభిప్రాయాలు కూడా తీసుకోకపోవడం శోచనీయమని ముక్త కంఠంతో నినదించారు. ఇకనైనా పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఇచ్చేలా పెద్దలు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# ఆటోలో మరచిలా వస్తువులు తిరిగి ఇచ్చిన ఆటో డ్రైవర్



**తార్నాక (ప్రశ్న న్యూస్)** గురువారం ఉదయం తార్నాక చౌరస్తాలో సర్వీస్ ఆటోలు ఎక్కిన వెంకటరెడ్డి విలువైన వస్తువులు ఆటోలో మరిచిపోవడం జరిగిందనీ వెంటనే వాళ్లు కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చారు. ఆటో డ్రైవర్ మల్లేష్ ను ఆటో పోలీస్ అధికారులు ఆటో యూనియన్ లీడర్ సంప్రదించారు. ఆటో నెంబర్ తీసుకొని మల్లేష్ నీ పిలిపించి వారి వస్తువులు వారికి ఇవ్వడం జరిగింది కుషాయిగూడ సిఐ ఆధ్వర్యంలో వారి వస్తువులు విలువైన వస్తువులు బంగారు నాణ్యాలు కూడా వారి వారికి ఇవ్వడం జరిగింది. ఏఐటియుసి రాష్ట్ర కమిటీ సభ్యులు బెజాల కృష్ణమూర్తి మేడ్చల్ జిల్లా ఇన్చార్జి ఈ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగినది.

## ఉమ్మడి టిడిపి నాయకుల ఆత్మీయ సమావేశం



**విశాఖపట్నం ( ప్రశ్న న్యూస్ )** అనకాపల్లి జిల్లాలో ఉమ్మడి పార్టీ నాయకులు మరియు కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న ప్రతి ఒక్క నాయకులకు కార్యకర్తలకు అల్పాహార విందు మరియు కార్యకర్తల ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి %చీణూ% మహాకూటమి పెందుర్తి నియోజవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు మరియు అనకాపల్లి ఎంపీ బిజెపి పార్టీ అభ్యర్థి సీఎం రమేష్. అనకాపల్లి జిల్లా గురువారం ఉదయం అనకాపల్లి నియోజవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ సభ్యులు పీలా గోవిందా సత్యనారాయణ ని మరియు విశాఖపట్నం జీవీఎంసీ తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ జీవీఎంసీ 96 వార్డ్ కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు ని పెందుర్తి గ్రామం స్వగృహం నందు ఏర్పాటు చేసిన అల్పాహార విందు కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి జిల్లా పార్లమెంట్ బిజెపి ఎన్డీఏ మహాకూటమి అభ్యర్థి సీఎం రమేష్ మరియు ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఉమ్మడి ఎన్ డి ఏ మహాకూటమి అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు ఇరువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పొత్తు ధర్మాన్ని గౌరవించి ఉమ్మడి అభ్యర్థత్వాన్ని గెలిపించవలసిందిగా పెందుర్తి మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను సర్పంచ్లను ,ఎంపీటీసీలను , తెలుగుదేశం పార్టీ మండల పార్టీ నాయకులను కార్యకర్తలను, మిత్రపక్ష నాయకులను, మహిళా కార్యకర్తలను అభ్యర్థించడం జరిగినది.

## వైసీపీలోకి 35వ వార్డు టిడిపి నేతలు

### కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే వాసుపల్లి



**విశాఖపట్నం ( ప్రశ్న న్యూస్ )** విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలో జీవీఎంసీ 35వ వార్డుకు చెందిన టిడిపి నేతలు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఆసీల మెట్ట దక్షిణం వైసిపి కార్యాలయంలో గురువారం ఉదయం 35వ వార్డు వైసిపి అధ్యక్షుడు అలుపున కనక రెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పూర్ణ మార్కెట్ వర్తక సంఘం సభ్యులు సుమారు వందమంది పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి వాసుపల్లి గణేష్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కనక రెడ్డి తో కలిసి 35వ వార్డు వైసీపీ సీనియర్ నాయకులు ఆది విష్ణు రెడ్డి, వాసర్ల సుబ్రహ్మణ్యం ఎమ్మెల్యేకు కండువా కప్పి సత్కరించారు. పూర్ణ మార్కెట్ వర్తక సభ్యులు మాట్లాడుతూ వాసుపల్లి గణేష్ కుమార్ దక్షిణ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సొంత నిధులతో పేదలకు అందిస్తున్న సేవకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందన్నారు. టిడిపి చంద్రబాబును నమ్ముకొని మోసపోయామన్నారు. వైసీపీలో ఉన్నప్పటికీ పార్టీ లు చూడకుండా వాసుపల్లి తమకు చేసిన మేలు కు రుణపడి ఉంటామన్నారు. తమ ఓటు ద్వారా ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్ణ మార్కెట్ వర్తక సంఘం సభ్యులు గుజ్జు శ్రీనివాస్, రెడ్డి నాయిన, సురేష్ చిన్న బాబు రమణమ్మ దేవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహరిపురంలో ఉమ్మడి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు ఎన్నికల ప్రచారం



**విశాఖపట్నం ( ప్రశ్న న్యూస్ )** విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంలో గురువారం రోజు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి పశ్చిమ అభ్యర్థి గణబాబు ప్రచారంలో భాగంగా శ్రీహరిపురం 58వార్డ్ అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీహరిపురం భావన కార్మికుల సంగం సామాజిక భవనం నుంచి ప్రారంభమై కోడిపందాలు దెబ్బ మీదగా శ్రీనివాస్ నగర్, అజంతా పార్క్ వరకు పాదయాత్ర చేశారు, ప్రచారంలో మహిళలు యువత అత్యధికంగా పాల్గొని వారితోపాటు నడుస్తూ ఘన నిరాజనం పలికి హారతులు ఇచ్చారు. అదేవిధంగా ప్రచారంలో స్వచ్ఛందంగా తరలివచ్చిన జనం, తెలుగుదేశం జనసేన బ.జ.పా కూటమి వల్ల ఓటింగ్ ఏకపక్షం అన్న జనం. ఈ కార్యక్రమములో విశాఖ జనసేన ఇంచార్జ్ అంగ దుర్గా ప్రశాంతి , మాజీ కార్పొరేటర్ శీరం మహేశ్వరి, రాష్ట్ర కమిటీ నాయకులు సి.హెచ్ రామ్మోహన్ నాయుడు, బిజెపి నాయకులు పోలమరశెట్టి శ్రీను , బి.జె.పి వార్డు ప్రెసిడెంట్ చెప్పల సతీష్, జనసేన వార్డు ప్రెసిడెంట్ ముప్పిన ధర్మేంద్ర, యూనిట్ ఇంచార్జ్ గోనపు వెంకటరమణ, గుందేసి రాజేష్ రెడ్డి ,గిన్ని శివారెడ్డి, వాతాడ రాంబాబు, బిజెపి వార్డు అధ్యక్షులు సతీష్, పొలిమేర శ్రీనివాస్, జనసేన వార్డు అధ్యక్షులు ముప్పిన ధర్మేంద్ర వాతాడ రమేష్, మనోజ్, బల్ల శంకర్, సావిత్రి, నాయుడు, పోతా బత్తుల రమేష్, వైవి శ్రీను ,కారడ రాంబాబు, నాగేశ్వరరావు, సిరపు నర్సింగరావు, బొడ్డేటి రాజు, సుందర్ రావు, బూత్ కన్వీనర్ రాము, తెప్పలు నర్సింగరావు, .విశాఖ పార్లమెంట్ కార్యదర్శి దాసరి శివశంకరరావు, మరియు తెలుగుదేశం,జనసేన, బిజెపి కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## ఎన్నికల ప్రక్రియలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నాం

### రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున



**విశాఖపట్టణం ( ప్రశ్న న్యూస్ ):** విశాఖపట్నంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నామని, ప్రవర్తనా నియమావళి అమల్లో అప్రమత్తంగా ఉంటున్నామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన ఘటనల్లో పలువురిపై చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ మీటింగ్ హాలులో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఓటు నమోదు ప్రక్రియ, కోడ్ అమలు, ర్యాండమైజేషన్, కేసుల నమోదు తదితర అంశాలపై చర్చించారు. కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన వారు ఎవరైనా ఎంతటి వారైనా చర్యలు తీసుకోవటంలో ఉపేక్షించేది లేదని కలెక్టర్ ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ఇప్పటి వరకు జిల్లాలో 37 మంది ఉద్యోగులపై చర్యలు తీసుకున్నామని వారిలో 30 వాలంటీర్లు, ఇద్దరు ఔట్ సోర్సింగ్, ఐదుగురు ఒప్పంద ఉద్యోగులు ఉన్నారని పేర్కొన్నారు. అలాగే కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులపై కూడా చర్యలు తీసుకున్నామని, కేసులు నమోదు చేశామని వెల్లడించారు. సీ విజిల్ యాప్ ద్వారా నమోదైన 228 ఫిర్యాదులకు గాను 170కి 100 నిమిషాల్లోపు చర్యలు తీసుకున్నామని వివరించారు. మిగిలినవి సాధారణ ఫిర్యాదులు ఉన్నాయని స్పష్టం చేశారు. రూ.2.52 కోట్ల విలువ గల సామగ్రి, నగదును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

జిల్లాలో 04.04.2024 నాటికి 19,87,222 మంది ఓటర్లు ఉన్నారని, వారందరికీ ఈ నెల 29 నుంచి ఓటర్ గైడ్, వివరాలతో కూడిన ఓటరు స్లిప్పులను అందజేస్తామని తెలిపారు. దివ్యాంగులు, హెూం ఓటింగ్ విధివిధానాలపై అవహన కల్పిస్తూ వారికి కూడా ప్రత్యేక గైడ్ అందిస్తామని పేర్కొన్నారు. ఏప్రిల్ 14వ తేదీ వరకు కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు అంశాలపై ప్రశ్నలు లేవనెత్తారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న దేవస్థానం లో రెండేళ్ల పెండింగ్ పనులు పూర్తి చేయండి

### ఉత్సవాల నాటికి భక్తులకు మరిన్ని సదుపాయాలు

### ఈఓ కి తీర్మాణాల వివరాలు అందచేసిన గంట్ల



**విశాఖపట్నం సింహాచలం ( ప్రశ్న న్యూస్ )** విశాఖపట్నం సింహాచలం దేవస్థానంలో. ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీను బాబు ఆలయ ఈఓ సింగం శ్రీనివాస్ మూర్తిని కోరారు. గురువారం. ఈవో శ్రీనివాస్ మూర్తిని కలిసి గతము లో జరిగిన పలు సమావేశాల్లో ధర్మకర్తల మండలి తీర్మానించినప్పటికీ పూర్తికాని పెండింగ్ పనులు వివరాలను ఈవోకు శ్రీనుబాబు అందజేశారు. ఆయా పనులు పూర్తికావస్తే భక్తులకు ఉత్సవాల తో పాటు సాధారణ రోజుల్లో సైతం మరిన్ని సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని శ్రీను బాబు ఈఓ కు వివరించారు. ఏళ్ల తరబడి. ఆయా పనులు పూర్తి కావడం లేదన్నారు. సింహగిరిపై తిరునామాలు ఏర్పాటు,స్వాగత ద్వారాలు ఏర్పాటు కలగా మారిపోయింది అన్నారు.. ఉపాలయాల అభివృద్ధి పనులు, మాధవధార వేణుగోపాల స్వామి ధ్వజస్తంభం మార్పిడి, భైరవవాక రహదారి పనులు, నగరంలోని ప్రహ్లాద మండపం స్వాధీనం అభివృద్ధి,దేవస్థానం సత్రాల్లో మెరుగైన వసతులు కల్పన, వరాహ పుష్కరిణి ఘాట్ పనులు, అడవివరం స్మశాన వాటికకు వెళ్లే రహదారి,అమ్మవార్ల ఆలయ అభివృద్ధి,అనేక పనులు ఇంకా పెండింగ్ లో ఉన్నాయన్నారు. అయితే గతంలో ప్రారంభించి నిలిచిన పనులు మాత్రమే తాను వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. నూతన అభివృద్ధి పనులు ఎన్నికలు కోడ్ ముగిసిన తర్వాత చేపట్టాలని ఈఓ ను శ్రీను బాబు కోరారు.. తాను అందచేసిన తీర్మానాలను పరిశీలిస్తానని ఈఓ చెప్పారని శ్రీను బాబు తెలిపారు.

## సంక్షేమ పథకాలకు స్ఫూర్తి ప్రదాత సీఎం జగన్మోహన్ రెడ్డి

### తూర్పు నియోజకవర్గం లి17వ వార్డులో 81వ రోజుకు చేరుకొని, కొనసాగుతున్న...

### విశాఖపట్నం ( ప్రశ్న న్యూస్ ) విశాఖపట్నం తూర్పు నియోజకవర్గంలో



ప్రతి పేదవాడిని లక్షాధికారిగా చేసిన ఘనత సీఎం జగనన్నదే అని , పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు గురువారం విశాఖ స్థానిక జీవీఎంసీ 17వ వార్డు ఎంపీపీ కాలనీ సెక్టార్-05లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం వార్డు కార్పొరేటర్ గేదెల లావణ్య నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ,ఎంవివి మాట్లాడుతూ సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రదాత వైయస్ జగన్మోహన్ రెడ్డి కి అండగా నిలిచి రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఏపీ సీఎం జగనన్నకు మద్దతు తెలపాలని అదేవిధంగా తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమకు మద్దతు తెలపాలని గడపగడపకు వెళ్లి పార్లమెంట్ సభ్యులు, వైసీపీ,తూర్పు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవి సత్యనారాయణ తెలిపారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో ప్రచారానికి గాను ప్రజలనుండి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ,వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు, పలు కార్పోరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## కొండ విశ్వేశ్వర్ రెడ్డికి మరో అవకాశం ఇవ్వండి

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పార్లమెంట్ బీజెపి పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి మరో అవకాశం ఇవ్వండిని అయన భార్య సంగీతారెడ్డి కోరారు.గురువారం ఆమె బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ బాలాజీ నగర్ కాలనీ లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. బీజెపి పార్టీ కి ఓటు వేసి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పార్టీని గెలిపించాలని అదేవిధంగా చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా తన భర్త విశ్వేశ్వర్ రెడ్డి పోటీ చేస్తున్నాడు కాబట్టి ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె సూచించారు. ఈ దేశ భవిష్యత్తు బిజెపి పార్టీతోనే ఉంటుందని ఆమె అన్నారు... చేవెళ్ల పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి. రెండవసారి ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నాడు కాబట్టి మీ ఓటు బిజెపికి వేయాలని ఆమె కోరారు.. కాలనీలలో ఉండే సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆమె అన్నారు..మహిళలతో మాట్లాడి ఇంటింటికి వెళ్లి ప్రచారం కొనసాగించారు...

## వైకాపా నుంచి జనసేనలోకి చేరిన పరవాడ మాజీ జడ్పీటీసీ బొద్దపు

**పరవాడ** పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం లో జనసేన పార్టీ అభ్యర్థి పంచకర్ల ఏర్పాటు చేసిన సమావేశంలో పరవాడ మండల మాజీ జడ్పీటీసీ బొద్దపు రమణమ్మ, బొద్దపు వెంకటరమణ వైకాపా పార్టీ నుంచి జనసేన పార్టీలో చేరారు. వీరికి ఎనీ&ఢఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు కండువా కప్పి సాధారనంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ బొద్దపు మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకు అన్ని విధాలుగా కృషి చేస్తాను అని అన్నారు.రాబోయేది కూటమి ప్రభుత్వం అని ఆశభావం వ్యక్తం చేశారు.

## తుక్కుగూడ సభ ఈసారి కాంగ్రెస్ పార్టీని తుక్కు తుక్కు ఓడగొడ్తది



**హైదరాబాద్ :** కాంగ్రెస్ గ్యారెంటీ అంటే... అవినీతికి, కుంభకోణాలకు, కుటుంబ పాలనకు, బుజ్జగింపు రాజకీయాలకు గ్యారెంటీ అని... ఇక తుక్కుగూడ సభతో ఆ పార్టీ ప్రజలకు ఇచ్చే గ్యారెంటీ ఏముంటుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఎద్దేవా చేశారు. కేసీఆర్ కు బుద్ధి చెప్పాలని భావించి ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించారు తప్పితే... హస్తం పార్టీపై అభిమానంతో కాదన్నారు. దేశంలో ప్రతి ఎన్నికల్లో ప్రజలు ఏదో ఒక భావోద్వేగంతో ఓటు వేశారని... ఈసారి మోదీని మరోసారి గెలిపించాలన్న భావోద్వేగంతో ఓటు వేస్తారన్నారు. మోదీ ప్రభుత్వ సానుకూల ఓటుతో ఈసారి బిజెపి 400కు పైగా స్థానాల్లో గెలుపొందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇవాళ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై విమర్శలు గుప్పించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు అనేక ఎన్నికల్లో భారత ప్రజలు వివిధ రాకాల భావోద్వేగంతో తీర్పునిచ్చారు. ప్రతి సందర్భాన్ని పరిశీలిస్తే ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా తీర్పునిచ్చారు.ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ హత్య తర్వాత మరో విధంగా దేశ వ్యాప్తంగా తీర్పునిచ్చారు.ఎమర్జెన్సీ వ్యతిరేక సమయంలో జనతా పార్టీ ఆవిర్భవించడం, ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో జనతా పార్టీ అధికారంలోకి రావడం జరిగింది. సమర్థ నాయకుడు, సుస్థిర ప్రభుత్వం పట్ల సానుకూల దృక్పథంతో ప్రజలు ఇచ్చిన తీర్పుతో అటల్ బిహారీ వాజ్ పేయి గారు ప్రధాని అయ్యారు.ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అవినీతి, కుటుంబపాలన, కుంభకోణాల కాంగ్రెస్ ను అంతం చేసేందుకు ప్రజలు ఇచ్చిన తీర్పుతో నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారన్నారు.నరేంద్ర మోదీ గారు ప్రధాని అయిన రెండో పర్యాయంలో కూడా దేశంలో అనేక రంగాల్లో మార్పు రావాలనే సదాభిప్రాయంతో, ఏకాభిప్రాయంతో బీజేపీ కి సొంత మెజారిటీ లభించింది. అదేవిధంగా, 2024 పార్లమెంటు ఎన్నికల్లోనూ పాజిటివ్ మ్యాండేట్ ఇవ్వబోతున్నారన్నారు..ఇప్పటికే దేశ వ్యాప్తంగా అనేక సర్వేల్లో బీజేపీ కి 370 సీట్లు దాటుతుందని, మిత్రపక్షాలతో కలిసి 400 సీట్లు దాటబోతుందని స్పష్టంగా తెలియజేశాయి.ప్రధాని నరేంద్రమోదీ గారు భారతదేశంలోని అన్ని వర్గాల వ్యక్తిగా, ప్రపంచంలోనే దార్శనిక వ్యక్తిగా, అగ్రరాజ్యాలను శాసించే స్థాయికి ఎదిగిన వ్యక్తిగా ప్రజలు భావించి ఒక పాజిటివ్ మ్యాండేట్ ని 18వ లోక్ సభ ఎన్నికల్లో తీర్పు ఇవ్వబోతున్నారు.మోదీ ని అడ్డుకోవాలని కొన్ని సంస్థలు, వ్యక్తులు ఒకటై కూటమిగా ఏర్పడి పన్నుతున్న నాటకాలు, కుట్రలు, కుతంత్రాలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారు.ఫిర్ ఏక్ బార్ నరేంద్రమోదీ సర్కార్ అనే నినాదంతో ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.భారతీయ సాంస్కృతిక వైభవాన్ని కాపాడిన మోదీకే మరోసారి ప్రజలు పట్టం కట్టబోతున్నారు.పాలనలో మచ్చలేని నాయకుడు, అవినీతిరహిత ప్రభుత్వంగా పాలన అందించిన మోదీనే ప్రజలు మరోసారి ఎన్నుకోబోతున్నారన్న ధీమా వ్యక్తం చేసారు..భారతదేశంలో ఒకే చట్టం, ఒకే రాజ్యాంగం ఉండాలనే అభిప్రాయంతో ఆర్టికల్ 370రద్దు చేసిన తర్వాత కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రతీ భారతీయ పౌరుడు మోదీ గారికి బాసటగా నిలుస్తున్నారు.మోదీ నే గ్యారెంటీ అనే నినాదాన్ని విధానంగా తీసుకుని ప్రజల్లోకి వెళ్తున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనన్నారు..నడుస్తున్న చరిత్ర, కనబడుతున్న దృశ్యాన్ని ప్రజలు వైనంగా తీసుకుంటున్నారు.అమూల్ బేబీ గా పిలవబడుతున్న వ్యక్తి, లోక్ సభలో అనేక చర్చల్లో చిలిపి వేశాలు వేసిన వ్యక్తి హైదరాబాద్ కి వస్తున్నాడట. ఆయన గ్యారెంటీ ఇవ్వడానికి తుక్కుగూడ బహిరంగ సభకు రాబోతున్నాడట.తుక్కుగూడ సభ ఈసారి కాంగ్రెస్ పార్టీని తుక్కు తుక్కు ఓడగొడ్తది.గతంలో కేసీఆర్ ని ఓడించడానికి కూడా మూడ్ ఆఫ్ ది పబ్లిక్ తో ప్రజలు ఓట్లు వేశారు.భారతదేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు కూడా మోదీ గారిని మరోసారి ప్రధానమంత్రి చేయాలనే లక్ష్యంగా వేసే ఓట్లతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ కొట్టుకుపోతది, కనుమరుగైతది.రాహుల్ గాంధీ ఎవరికి గ్యారెంటీ, దేనికి గ్యారెంటీ..??స్వాతంత్రం వచ్చినప్పటి నుండి కుటుంబ పాలన, అవినీతి కుంభకోణాలకు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ.అవకాశవాద రాజకీయాలకు, బుజ్జగింపు చర్యలకు గ్యారెంటే కాంగ్రెస్.కొత్తగా గ్యారెంటీలు ఇస్తామంటే నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు..దేశ సమైక్యత, సమగ్రతలకు భంగం కలిగిస్తున్న దేశ వ్యతిరేక శక్తులకు, వ్యక్తులకు వారసత్వం కాంగ్రెస్ పార్టీ.బెయిల్ మీద బయట తిరుగుతున్న వ్యక్తులా ప్రజానీకానికి గ్యారెంటీ ఇచ్చేది..?జైలుకు వెళ్లిన కాంగ్రెస్ కూటమి వ్యక్తులా ప్రజలకు గ్యారెంటీ ఇచ్చేది..?తుక్కుగూడ సమావేశం కాంగ్రెస్ పార్టీని తుక్కుతుక్కు గా ఓడగొడ్తది. దేశంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవడం ఖాయం.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సంక్షేమం దిశగా నడిచిన ఏకైన ప్రభుత్వం నరేంద్రమోదీ ప్రభుత్వం.కరోనా సమయంలో ప్రజలకు ఉచిత వ్యాక్సిన్లు ఇచ్చింది మోదీ ప్రభుత్వమే నబ్బారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రజలకు ఉచితంగా రేషన్ అందిస్తున్నది మోదీ ప్రభుత్వమే.మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది.వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు పాజిటివ్ మ్యాండేట్ ఇవ్వబోతున్నారు. అన్ని కూటములు కొట్టుకుపోవడం ఖాయమని ఎన్ వి ఎస్ ఎస్ ప్రబాకర్ పేర్కొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల దినోత్సవం.


**జగిత్యాల :** :తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో 1969 తెలంగాణ అమరవీరుల 55వ సంస్మరణ దినోత్సవం జరిపి ఘనంగా నివాళు లర్పించారు.గురువారం అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ ,1969 తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా తొలి,మలిదశ ఉద్యమాల్లో అమరులైన వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.1956 లో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం 1969 లో ఉధృతంగా మారిన ఉద్యమంలో369 మంది మరణించారని తెలిపారు.

ఉద్యమ కారుల్లో 70 ఏళ్లపైబడి ఉన్న సీనియర్ సిటీజేన్స్ వివిధ అనారోగ్య కారణాలతో ఆర్థిక,శారీరక ఇబ్బందులు పడుతున్నారని ..వారికి ఉచిత వైద్యం,ఉచిత బస్ పాస్,గృహ వసతి కల్పించాలని,పోలీసు తూటాలకు బలైన 369 మంది ఉద్యమకారుల ఒక్కొక్క కుటుంబంకు 25 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వంను కోరారు.ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమ కారుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 250 గజాల చొప్పున స్థలం ఇస్తామని ప్రజా పాలన దరఖాస్తుల్లో భాగంగా దరఖాస్తులు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెలుముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,హన్మంత్ రెడ్డి, ఎండి.యాకూబ్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్‌లోని శక్తిపీఠం

# హింగ్లాజ్ దేవీ ఆలయం

పురాణ గాథలు, ఆచారాల పరంగా లయకారకుడైన పరమ శివుడి అర్ధాంగి పార్వతిదేవిని ఆరాధించే ఆలయాలు ఉన్న మహిమాన్విత ప్రదేశాలను శక్తి పీఠాలుగా పేర్కొంటారు. అసలు శక్తి పీఠాలు ఎన్ని? మనదేశంలో చాలామందికి తెలిసిన శక్తి పీఠాలు 18. అయితే, 'ప్రాణేశ్వరీ ప్రాణధాత్రీ పంచాశత్పీఠరూపిణీ' అని లలితా సహస్రనామావళి 51శక్తి పీఠాలు ఉన్నట్లు చెబుతోంది. పురాణ గ్రంథాలను పరిశీలిస్తే, 108 శక్తి పీఠాలు ఉన్నట్లు తెలియజేస్తున్నాయి. కాళీ పురాణంలో 18 శక్తి పీఠాల గురించి చెబితే, దేవీ భాగవతంలో 66 శక్తి పీఠాలు ఉన్నట్లు చెప్పారు. శక్తి పీఠాలను అర్థం చేసుకోవడానికి పురాణ ప్రాతిపదిక



కొంత మేరకు ఉపయోగపడితే, ఉపాసన పరమైన శాస్త్రం మరికొంత ఉంటుంది. యోగశాస్త్రంలోనూ, మంత్రశాస్త్రంలోనూ ఈ శక్తి పీఠాల ప్రస్తావనం ఉంది. చైతన్యానికి ఆవాసం మానవ దేహం. 51 శక్తులు మన శరీరంలో అంతర్లీనమై ఈ దేహాన్ని నడిపిస్తున్నాయని చెబుతారు. కళ్లు, చెవులు, పాదాలు, చేతులు ఇలా ప్రతిది ఒక శక్తికి ప్రతీక. అవన్నీ కలిసిన దేహమే శక్తి రూపం.

లంకాయాం శంకరీదేవీ, కామాక్షీ కాంచికాపురే
ప్రద్యుమ్నే శృంగళాదేవీ, చాముండీ క్రౌంచపట్టణే
అలంపురే జోగులాంబా, శ్రీశైలే భ్రమరాంబికా
కొల్హాపురే మహాలక్ష్మీ, మాహుర్యే ఏకవీరికా
ఉజ్జయిన్యాం మహాకాళీ, పీఠిక్యాం పురుహూతికా
ఓఢ్యాయాం గిరిజాదేవి, మాణిక్యా దక్షవాటికే
హరిక్షేత్రే కామరూపా, ప్రయాగే మాధవేశ్వరీ
జ్వాలాయాం వైష్ణవీదేవీ, గయా మాంగళ్యగౌరికా
వారాణస్యాం విశాలాక్షీ, కాష్మీరేషు సరస్వతీ
అష్టాదశ సుపీఠాని యోగినామపి దుర్లభమ్
సాయంకాలే పఠేన్నిత్యం, సర్వశతృవినాశనమ్
సర్వరోగహరం దివ్యం సర్వ సంపత్కరం శుభమ్



ఇలా దేశంలోని అష్టాదశ శక్తి పీఠాల గురించి మనకు ఈ శ్లోకం తెలియజేస్తుంది. అయితే, 51 శక్తి పీఠాల గురించి ప్రస్తావన వచ్చినప్పుడు అందులో తప్పకుండా ఉండే శక్తి పీఠం హింగ్లాజ్ దేవి. ప్రస్తుత పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్ రాష్ట్రంలో ఉందీ శక్తి పీఠం. పాకిస్థానీయులు ఈ ఆలయాన్ని నానీ మందిరంగా పిలుస్తారు.

**ఇది పురాణగాథ :** దక్ష ప్రజాపతి కుమార్తె సతీదేవి (దాక్షాయణి). కైలాస పర్వతంపై నిత్యం ధ్యానంలో ఉండే పరమశివుడిని చూసి మోహిస్తుంది. ఆ లయకారుడినే తన ప్రాణనాథుడిగా భావిస్తుంది. తండ్రి మాటను కాదని, దేవదేవుడిని వివాహమాడుతుంది. తన నిర్ణయానికి విరుద్ధంగా శివుడిని పరిణయమాడటం ఇష్టం లేని దక్షుడు కోపంతో బృహస్పతియాగాన్ని తలపెడతాడు. దేవతలందరినీ ఆహ్వానిస్తాడు కానీ, తన కుమార్తె సతీదేవి, అల్లుడు పరమేశ్వరుడిని మాత్రం పిలవడు. తండ్రి యాగానికి వెళ్తానని సతీదేవి బయలుదేరుతుంది. పిలుపు రాకుండా వెళ్లడం శ్రేయస్కరం కాదని, శివుడు వారించినా, 'పుట్టింటి వారు ప్రత్యేకంగా పిలవాలా ఏంటీ' అని ప్రమథగణాలను వెంటబెట్టుకుని యాగానికి వెళ్తుంది. అక్కడ అందరి ముందు శివుడిని దక్షుడు అవమానిస్తాడు. శివనింద సహించలేక సతీదేవి యోగాగ్నిలో భస్మమైపోతుంది. సతీదేవి మరణ వార్త విన్న శివుడు ఆగ్రహంతో ఊగిపోతాడు. ప్రమథ గణాలతో కలిసి శివ తాండవం చేస్తూ దక్షయగ్నాన్ని భగ్నం చేస్తాడు. కానీ, సతీ వియోగ దుఃఖంతో ఆమె మృత శరీరాన్ని అంటిపెట్టుకుని జగద్రక్షణ కార్యాన్ని మానేస్తాడు. దీంతో దేవతలు వెళ్లి, విష్ణుమూర్తికి మొరపెట్టుకుంటారు. దేవతల ప్రార్థన మన్నించిన శ్రీమహావిష్ణువు తన సుదర్శన చక్రంతో సతీదేవి దేహాన్ని ఖండాలుగా చేసి, శివుడి కర్తవ్యాన్ని గుర్తు చేస్తాడు. సతీదేవి శరీర భాగాలు పడిన ప్రదేశాలనే శక్తి పీఠాలుగా భక్తులకు, ముఖ్యంగా తంత్ర సాధకులకు ఆరాధాన క్షేత్రాలు అయ్యాయి. వాటిలో శిరో భాగం(బ్రహ్మ రంధ్రం' హింగోళమనే ప్రదేశంలో పడింది. అదే ఇప్పుడు పాకిస్థాన్‌లో ఉన్న శక్తి పీఠం హింగ్లాజ్ దేవి ఆలయం. ప్రతి శక్తి



దాక్షాయణీ మాత భైరవుని (శివుని) తోడుగా దర్శనమిస్తుంది.మరొక స్థల పురాణం ప్రకారం త్రేతాయుగంలో విచిత్రుడు అనే సూర్యవంశానికి చెందిన క్షత్రియ రాజుకు హింగోళుడు, సుందరుడు అనే కుమారులు పుడతారు. వీరు ప్రజలను, రుషులను పీడించి హింసిస్తుంటారు. ఆ రాకుమారుల బారి నుంచి తమను రక్షించవలసిందిగా ప్రజలు శివుడిని ప్రార్థిస్తారు. శివుని ఆజ్ఞానుసారం గణపతి సుందరుడిని సంహరిస్తాడు. దాంతో రెచ్చిపోయిన హింగోళుడు మరింత విజృంభించి ప్రజలను కష్టాలకు గురిచేస్తాడు. బెంబేలెత్తిన ప్రజలు పరాశక్తిని ఆశ్రయిస్తారు. శక్తి అతడిని వెంటాడుతూ ఈ గుహలలో తన త్రిశూలంతో సంహరిస్తుంది. చనిపోయే ముందు హింగోళునికి ఇచ్చిన వరం ప్రకారం ఆ ప్రాంతంలో కొలువై అతడి పేరుతో హింగుళాదేవిగా ప్రసిద్ధి చెందింది.

మరో ఇతిహాసం ప్రకారం పరశురాముడు క్షత్రియ సంహారం చేస్తున్నప్పుడు 12 మంది క్షత్రియులకు బ్రాహ్మణ వేషం వేసి పరశు రాముడి బారి నుంచి కాపాడతారు. ఆ క్షత్రియుల సంతతి తరువాతి కాలంలో బ్రహ్మ క్షత్రియులుగా పిలువబడుతున్నారు. ఈ బ్రహ్మక్షత్రియుల కులదేవత హింగుళాదేవి.మరో కథనం ప్రకారం దధీచి మహర్షి రత్నసేనుడు అనే సింధుదేశ రాజును పరశురాముడి బారి నుంచి రక్షించడానికి ఆశ్రయమిస్తాడు. దధీచి ఆశ్రమంలో లేని సమయం చూసి పరశురాముడు రత్నసేనుడిని సంహరిస్తాడు. రత్నసేనుడి కుమారులను బ్రాహ్మణ వటువులుగా భావించి వదిలివేస్తాడు. వారిలో జయసేనుడు సింధు రాజ్యానికి వెళ్లి పరిపాలన కొనసాగించాడు. పరశురాముడు అతడిని మట్టుపెట్టడానికి వచ్చినప్పుడు దధీచి మహర్షి ప్రసాదించిన హింగుళా దేవీ మంత్ర ప్రభావంతో కాపాడబడతాడు. ఈ దేవి జయసేనుడిని కాపాడటమే కాక పరశురాముని క్షత్రియవధను నిలిపివేయమని ఆజ్ఞాపిస్తుంది. ఇక రామాయణం ప్రకారం, రావణ వధ తర్వాత రాముడు బ్రహ్మ హత్యదోష నివారణ కోసం హింగ్లాజ్ దేవిని సందర్శించాడని చెబుతారు.

**ఎక్కడ ఉంది :** భారత స్వాతంత్ర్యానంతరం ముస్లిం మెజార్టీ ఉన్న ప్రాంతంగా పాకిస్థాన్ ప్రత్యేక దేశంగా ఆవిర్భవించింది. అయితే, వేదకాలం నుంచి ఆ ప్రాంతమంతా భారత దేశంలో అంతర్భాగం. అక్కడ కూడా వింధ్యావంతోం దేదీవ్యమానంగా వెలిగింది. ఎన్నో హిందూ ఆలయాలు అక్కడ ఉన్నాయి.

వీరంలోను



అయితే, ఇప్పుడు ఆ దేశం మొత్తం జనాభాలో హిందూ జనాభా 1.5శాతం మాత్రమే. దేశ విభజన తర్వాత చాలా తక్కువ మంది మాత్రమే అక్కడ ఉండిపోయారు. అయినా, ఇప్పటికీ పలు హిందూ ఆలయాలు పాకిస్థాన్‌లో ఉన్నాయి. వాటిలో హింగ్లాజ్ దేవి ఆలయం ఒకటి. హింగ్లాజ్ దేవిని ముస్లింలు బీబీ నానీగా పిలుస్తారు. పలువురు ముస్లింలు హింగ్లాజ్ దేవిని పూజిస్తారు కూడా. పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్ తూర్పు ప్రాంతానికి పశ్చిమ ప్రాంతానికి మధ్యలో హింగ్లాజ్ దేవి ఆలయం ఉంది. కరాచీ నుంచి 250కి.మీ. ప్రయాణించాల్సి ఉంటుంది. రోడ్డు మార్గం ద్వారానే ఆలయానికి చేరుకోవాలి.

**వసంత కాలంలో జాతర :** ఏటా ఏప్రిల్ మాసంలో నాలుగు రోజులపాటు ఇక్కడ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఆ సమయంలో సాధువులు, హఠయోగులు హింగ్లాజ్ దేవిని కొలుస్తారు. అనేక మంది భక్తులు ఉత్సవాల సందర్భంగా ఈ దేవతను కొలిచి మొక్కు బడులు చెల్లించుకుంటారు. స్థానిక ముస్లింలు ఈ ఉత్సవాలను నానీకీ హజ్ అని పిలుస్తారు. హింగ్లాజ్ దేవి ఉత్సవాలు జరిగే సమయంలో భక్తులు పాదయాత్రగా వెళతారు. ఎందుకంటే ఎడారి ప్రాంతాన్ని తలపించే ఆ రహదారి గుండా వెళ్తే అక్కడ వీచే వేడి గాలులు శరీరాన్ని తాకి చేసిన పాపాలను పోగొడతాయని వారి నమ్మకం. అలా పవిత్రమైన దేహంతో అమ్మవారిని దర్శించుకుంటే మంచి జరుగుతుందని భావిస్తారు. ఒకప్పుడు కేవలం కాలినడకన మాత్రమే అక్కడకు వెళ్లాల్సి వచ్చేది. ఆ తర్వాత ఒంటెలు, గాడిదలపై ప్రయాణించి ఆలయానికి చేరుకునేవారు. 2004 తర్వాత ప్రభుత్వం ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో వాహనాల్లో నేరుగా దేవి ఆలయానికి చేరుకోవచ్చు. అయితే, సంప్రదాయం పాటించే వారు ఇప్పటికీ హింగ్లాజ్ దేవి ఆలయానికి నడిచి వెళ్తారు. అలా ఆలయ సమీపానికి చేరుకున్న భక్తులు అక్కడ ప్రవహించే హింగ్లోజ్ నదిలో స్నానమాచరించి దేవిని దర్శించుకుంటారు. హింగ్లాజ్ దేవిని దర్శించుకున్న తర్వాత భక్తులు అక్కడి సమీపంలో ఉన్న చంద్రగప్, కందేవారీ అనే బురదతో కూడిన అగ్నిపర్వతంపైకి వెళ్తారు. ఆ బురదలో పూలు చల్లి, తమ వెంట తెచ్చుకున్న కొబ్బరి కాయలను అందులో ముంచుతారు. బురద అంటిన ఆ కొబ్బరి కాయలను ఇంటిలో పెట్టుకుంటే శుభాలు జరుగుతాయని మరికొందరి నమ్మకం. కొందరు ఆ బురదను శరీరానికి పూసుకుంటారు. మరి కొందరు ఆ బురదతో చిన్న ఇళ్ల



కడతారు. అలా చేస్తే వారి సొంత ఇంటి కల నిజమవుతుందని విశ్వాసం. హింగ్లాజ్ దేవి ఆలయం చుట్టూ గణేశ్‌దేవ, కాళీ మాత, గురుఘోరక్ నాథ్ ధూని, బ్రహ్మకుధ్, తిర్‌కుంద్, గురు నానక్‌రావ్, రామ్‌జరోఖా బేతక్, అనిల్‌కుద్, చౌరాసీ పర్వతం, చంద్రగూప్, అఘోరి పూజ తదితర ఆలయాలు, ప్రార్థనా ప్రదేశాలు ఉన్నాయి.

**కర్తార్‌పూర్ కారిడార్‌లా..** సిక్కులకు కర్తార్‌పూర్ కారిడార్‌లా భారతదేశంలోని హిందువులు హింగ్లాజ్‌దేవిని దర్శించుకోవడానికి కారిడార్‌ను ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. భాజపా మాజీ ఎంపీ తరుణ్ విజయ్ ఇదే విషయంపై ప్రధాని నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. హింగ్లాజ్ దేవి ఆలయానికి కారిడార్‌ను ఏర్పాటు చేస్తే, ఇరుదేశాలు పర్యాటకంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. హింగ్లాజ్ దేవిని తమ కులదైవంగా భావించే వాళ్లు భారత్‌లో అనేకమంది ఉన్నారని, అలాంటి వాళ్లు ఆ దేవిని దర్శించుకునే భాగ్యం కలుగుతుందని ఆయన విన్నవించారు.






**గోపీచంద్ 'సాహసం' :**

ఒకప్పుడు హింగ్లాజ్‌దేవి ఆలయం గురించి తెలుగువారికి పెద్దగా తెలియదు. గోపీచంద్ కథానాయకుడిగా చంద్రశేఖర్ యేలేటి దర్శకత్వంలో వచ్చిన 'సాహసం' చిత్రం ఈ ఆలయ ఇతివృత్తంగా సాగుతుంది. ఓం హింగుళే పరమ హింగుళే అమృతరూపిణీ తనుశక్తి మనః శివే శ్రీ హింగుళాయ నమః స్వాహా

ప్రజాప్రశ్న



# కారు.. సారు.. బేజారు

సనేమిరా అంటున్నారు. వరంగల్ ఎంపీ టికెట కడియం కావ్యవకు ఇచ్చినా ఆమె పోటీకి నిరాకరించడమే ఇందుకు నిదర్శనం. దీంతో 2019 పార్లమెంట్ ఎన్నికల్లో కారు %--% సారూ, పదహారు నినాదంతో హడావుడి చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు ఏ నినాదం లేకుండానే పోటీలో నిలిచే నాయకులు ఉంటే చాలు అనుకుంటోంది.

### తెలంగాణ బలం, గళం, దళం అని..

అసెంబ్లీ ఎన్నికత తర్వాత పార్టీ ఓటమిపై సమీక్ష చేయకుండా గులాబీ నేతలు ఏకపక్షంగా తమ పార్టీ ఓటమికి కాంగ్రెస్ మోసపరీత హామీలే కారణం ఆని ఆరోపిస్తున్నారు. పార్టీ తరఫున పొరపాటు ఉందని అంగీకరించడం లేదు. ఈ క్రమంలో తన క్యాడర్ బలంగా ఉందని చెప్పేందుకు తెలంగాణ బలం, గళం, దళం బీఆర్ఎస్ అని కేటీఆర్ ప్రకటించారు. ఇదే నినాదంతో లోక్‌సభ ఎన్నికలు ఎదుర్కొంటామని ప్రకటించారు. కానీ, అనూహ్యంగా పార్టీ దళం.. అధికార కాంగ్రెస్‌లోకి వెళ్తుండడంతో ఆ నినాదం పక్కన పెట్టారు. బలం అనుకున్న క్యాడర్ మద్దతు తెలిపే పరిస్థితి లేకుండా పోయింది. పార్టీ పేరులో తెలంగాణను ఎత్తేసిన తెలంగాణ బలం, దళం, గళం ఎలా అవుతారన్న ప్రశ్నలు రావడమే అందుకు కారణం అని కొందరు పేర్కొంటున్నారు.

### నినాదం లేకుండా బరిలో..

ఎన్నికల నినాదం అవుతుంది అనుకున్న స్లోగన్ బూమరాంగ్ అవడంతో గులాబీ నేతలు దానిని పక్కన పెట్టారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఏ నినాదం లేకుండానే పోటీకి సిద్ధమవుతున్నారు. జాతీయ పార్టీలు అయిన కాంగ్రెస్, బీజేపీలకు ఎన్నికల నినాదం ఉంది. కానీ, పదేళ్లు తెలంగాణను పాలించిన బీఆర్ఎస్ ఈసారి ఏ నినాదం లేకుండా ఎన్నికల బరిలో దిగుతోంది. దీంతో జాతీయ పార్టీలు బీఆర్ఎస్‌కు ఓటు వేసినా, వేయకపోయినా ఎలాంటి ప్రయోజనం ఉండదంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నందున ఏదో ఒక పార్టీకి ఓటు వేయడం మేలు అన్న ఆలోచనను ప్రజల్లో కల్పిస్తున్నారు. ఇదే నినాదాన్ని ప్రజలు నమ్మితే బీఆర్ఎస్‌కు పార్లమెంటు ఎన్నికల్లో డిపాజిట్ కూడా రాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# కేజ్రీవాల్‌కు భారీ ఊరట

లేదా అనే ప్రశ్నకు తాజాగా సమాధానం దొరికింది. ఢిల్లీ హైకోర్టు నిర్ణయంతో ఆప్ కార్యకర్తల్లోని ఉత్కంఠకు తెరపడింది. ఢిల్లీ మద్యం కేసులో విచారణ జరుపుతున్న ఈడీ అధికారులు మార్చి 21 వ తేదీన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసింది. అనంతరం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రవేశపెట్టగా.. ఈడీ కస్టడీకి ఇచ్చింది. అవినీతి ఆరోపణలతో ముఖ్యమంత్రి అరెస్ట్ అయి జైలుకు వెళ్లడంతో దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ పాలన కొరవడిందని హిందూ సేన జాతీయ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త విష్ణు గుప్తా ఢిల్లీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఈ పిల్‌పై విచారణ జరిపేందుకు ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరాలతో కూడిన ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచ్ గురువారం ఆ పిల్‌ను కొట్టేసింది.అరెస్ట్ అయిన తర్వాత కూడా సీఎం పదవిలో కొనసాగాలా వద్దా అనే అంశం పూర్తిగా కేజ్రీవాల్ వ్యక్తిగత నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది. ఇక ఈ అంశంపై రాష్ట్రపతి లేదా గవర్నర్‌లను సంప్రదించాలని హైకోర్టు పిటిషనర్‌కు సూచించింది. కొన్నిసార్లు వ్యక్తిగత ప్రయోజనం జాతీయ ప్రయోజనాలకు లోబడి ఉండాలని కానీ అది కేజ్రీవాల్ వ్యక్తిగత నిర్ణయమని కోర్టు తెలిపింది. ఇది న్యాయస్థానం అని కోర్టులు ఎప్పుడైనా రాష్ట్రపతి పాలన గానీ గవర్నర్ పాలన గానీ విధించిన సందర్భాలు ఉన్నాయా అని పిటిషనర్‌ను ప్రశ్నించింది. దీనిపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ లేదా రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పిటిషనర్‌కు చెప్పింది. ఢిల్లీ సీఎం అరెస్ట్ కావడంతో రాష్ట్రంలో ప్రభుత్వం పనిచేయడం లేదని తాము ఎలా చెప్పగలం అంటూ ఢిల్లీ హైకోర్టు ప్రశ్నించింది. అది నిర్ణయించడానికి లెఫ్టినెంట్ గవర్నర్‌కు పూర్తి సామర్థ్యం ఉందని.. అలాంటి లెఫ్టినెంట్ గవర్నర్‌కు తాము మార్గదర్శకాలు సూచించాల్సిన అవసరం లేదని వెల్లడించింది. చట్టం ప్రకారం ఏం చేయాలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ చేస్తారని పేర్కొంది. కోర్టు పిటిషన్‌ను కొట్టి వేయడంతో పిటిషనర్ విష్ణు గుప్తా తన పిల్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు కోర్టుకు తెలిపారు. ఈ వ్యవహారాన్ని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ముందు ప్రస్తావించనున్నట్లు వెల్లడించారు. ఇక ఇప్పటికే అరవింద్ కేజ్రీవాల్‌ను సీఎం పదవి నుంచి తొలగించాలంటూ మార్చి 28 వ తేదీన సుర్జిత్ సింగ్ యాదవ్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిల్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది.

# ఈ కిచిడీ మేనిఫెస్టోతో మేం పోటీపడాలనుకోవడంలేదు

సామాజిక వర్గ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు. మీ ఓటు మన తలరాతను, మన భవిష్యత్తును మారుస్తుంది. రాష్ట్రంలో 66 లక్షల మంది పెన్షన్లు అందుకుంటున్నారు. జూన్ 4 వరకూ ఓపిక పట్టండి. మళ్లీ మీ అందరి ప్రభుత్వం రాబోతుంది. అధికారంలోకి రాగానే తొలి సంతకం వాలంటీర్ వ్యవస్థపైనే ఉంటుంది. పెన్షన్ల పంపిణీ కొనసాగిస్తాం.' అని జగన్ స్పష్టం చేశారు. 'ఈ ఎన్నికలు పేదల అనుకూల భావజాలం, పెత్తందారుల అనుకూల భావజాలానికి మధ్య జరుగుతున్న సంఘర్షణ. రాష్ట్రంలో అన్ని వర్గాలకు మంచి చేశాం. అన్ని సామాజిక వర్గాలకు డీబీటీ ద్వారా నేరుగా అకౌంట్లలో నగదు జమ చేసి లబ్ధి అందించాం. దశల వారీగా పెన్షన్లను రూ.3 వేలకు పెంచుకుంటూ వచ్చాం. వాలంటీర్ల ద్వారా ఒకటో తేదీనే ఇంటింటికీ పెన్షన్లు అందించాం. అలాంటిది తన మనిషితో ఫిర్యాదు చేయించి పెన్షన్ల పంపిణీని చంద్రబాబు అడ్డుకున్నారు. చంద్రబాబు దుర్మార్గం వల్లే 31 మంది అవ్వా తాతలు ప్రాణాలు కోల్పోయారు. పేదలకు ఇళ్ల పట్టాలు అందవద్దని కోర్టులకు వెళ్లారు. వాలంటీర్ వ్యవస్థతో చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. మనకు కోట్ల మంది అభిమానం ఉంటే ఎల్లో ముఠాకు పొరుగు రాష్ట్రం నుంచి అభిమానులు ఉన్నారు. నా వెంట నా తోబుట్టువులు ఉన్నారు. మనసారా ఆశీర్వదించే పేద అవ్వాతాతలు ఉన్నారు. జగన్ మామ అని పిలిచే చిన్నారులు ఉన్నారు. పేదల భవిష్యత్తు మార్చేలా 58 నెలలుగా అడుగులు పడ్డాయి.' అని సీఎం జగన్ పేర్కొన్నారు. అంతకు ముందు, సీఎం జగన్ చిన్న సింగనమలలో లారీ, ఆటో డ్రైవర్లతో ముఖాముఖి నిర్వహించారు. ఈ క్రమంలోనే కీలక హామీని జగన్ ఇచ్చారు. ప్రజలందరి దీవెనతో ఈ ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సొంత టిప్పర్లు ఉన్న డ్రైవర్లకు వాహనమిత్ర పథకాన్ని వర్తింపజేస్తామని వెల్లడించారు. క్రమం తప్పకుండా టిప్పర్ డ్రైవర్లకు ఈ సాయం అందిస్తామని స్పష్టం చేశారు.3,93,655 మంది ఆటో డ్రైవర్లు, ట్యాక్సీ డ్రైవర్లకు గత 58 నెలల కాలంలో ఏకంగా రూ.1296 కోట్లు అందించామని చెప్పారు. వాహన మిత్ర అనే పథకాన్ని తీసుకొచ్చి సొంతంగా ట్యాక్సీ గానీ, ఆటో గానీ కొనుక్కుని తన జీవనం సాగిస్తున్న వారికి లబ్ధి చేకూర్చినట్లు జగన్ లెక్కలతో సహా వివరించారు. అయితే దీన్ని టిప్పర్ డ్రైవర్లకు కూడా వర్తింపజేయడంపై స్పందించిన జగన్.. ఎవరి మీదో ఆధారపడకుండా తమ కాళ్ల మీద తాము నిలబడుతూ తమ కుటుంబాన్ని పోషించుకుంటూ స్వయం ఉపాధి పొందుతూ జీవితంలో ముందుకు అడుగులు వేస్తున్నారని.. చెప్పారు. ఇక మిగిలిన వారికి నవరత్నాల్లోని అన్ని పథకాలు అందుతున్నాయని చెప్పారు. టిప్పర్ డ్రైవర్ ను చట్టసభలో కూర్చోబెట్టేందుకే టికెట్ ఇచ్చానని సీఎం తెలిపారు. 'వీరాంజనేయులు ఎంఏ ఎకనామిక్స్, బీఈడీ చదివారు. ఉపాధి కోసం టిప్పర్ డ్రైవర్ గా పని చేస్తున్నారు. జగన్ టిప్పర్ డ్రైవర్ కు టికెట్ ఇచ్చాడని చంద్రబాబు అవహేళన చేశారు. అయినా, టిప్పర్ డ్రైవర్ కు టికెట్ ఇస్తే తప్పేంటి.?. రూ.కోట్లు ఉన్న వారికే చంద్రబాబు టికెట్లు ఇచ్చారు.' అంటూ జగన్ మండిపడ్డారు.

# దేశ భద్రతకే ప్రమాదం

తీసుకోనున్నట్లు భట్టి తెలిపారు. గురువారం ఆయన తుక్కుగూడలో సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తుక్కుగూడలో జరిగే జన జాతర సభ దేశానికి దిశా నిర్దేశం చేయబోతోందన్నారు డిప్యూటీ సీఎం భట్టి. దేశంలోనే తుక్కుగూడ సభ చారిత్రాత్మకం కానుందని, లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోను జన జాతర సభ నుంచే ఏఐసీసీ ప్రకటించనుందని పేర్కొన్నారు. మరోవైపు, ఫోన్ ట్యాపింగ్ కేసుపైనా స్పందించారు. దేశ భద్రతకు వాడాల్సిన కమ్యూనికేషన్ వ్యవస్థను, గత పాలకులు వ్యక్తిగత అవసరాలకు వినియోగించారని దుయ్యబట్టారు. వ్యక్తిగత కుటుంబ జీవితాలు, వ్యాపారులు, అధికారులు, జడ్జీలు ఏం మాట్లాడుకుంటున్నారో నిబంధనలకు విరుద్ధంగా విన్నారని మండిపడ్డారు.దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏకైక దిక్కు కాంగ్రెస్ మాత్రమేనని తెలిపారు. అవాస్తవాలు మాట్లాడే బీఆర్ఎస్ ప్రతిపక్షంగా కూడా పనికిరాదని భట్టి ఎద్దేవా చేశారు. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ నాయకులు గత పాపాలకు బాధ్యత లేదంటే ఎలా అని భట్టి నిలదీశారు. జూన్ మాసంలో వచ్చిన వర్షాలను కేసీఆర్ ఒడిసి పట్టలేదని, అవసరం లేకున్నా గొప్పల కోసం నాగార్జున సాగర్ నీటిని కిందికి వదిలారని మండిపడ్డారు. నిర్మాణ లోపంతో కాళేశ్వరంలో గోదావరి నీటిని కిందికి వదలాల్సి వచ్చిందన్న భట్టి విక్రమార్క, కేసీఆర్ తప్పిదాల వల్ల రాష్ట్రం ఇబ్బంది పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీల అమలులో ఒక్కరోజు ఆలస్యమైనా ఆలస్యమేనని భావించి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి తెచ్చామని చెప్పుకొచ్చారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో డ్వాక్రా సంఘాలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలను అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కేసీఆర్ ఫాంహౌస్‌లో మూడు నెలలు పడుకొని బయటికి వచ్చి, కరెంటు లేదంటూ మాట్లాడుతున్నారని భట్టి విక్రమార్క దుయ్యబట్టారు.భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌కు పనికిరాని సబ్ క్రిటికల్ టెక్నాలజీని వాడారని మండిపడ్డారు. డిస్కంలు, జెన్‌కోలు బీఆర్ఎస్ పాలనలో కుప్పకూలిపోయాయని దుయ్యబట్టారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు, వరంగల్ నుంచి మహబూబ్‌నగర్ వరకు తుక్కుగూడ సభకు కదలి రావాలని పిలుపునిచ్చారు భట్టి. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తుందో, తెలంగాణ మోడల్‌గా తుక్కుగూడలో ఏఐసీసీ నాయకత్వం సందేశం ఇవ్వబోతోందని భట్టి తెలిపారు.

# ఫీజుల నియంత్రకు కొత్త చట్టం.?

తెలిసిందే. అయితే ఈ విషయంపై గతంలో పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందినా బీఆర్ఎస్ ప్రభుత్వం తూతూమంత్రంగానే చర్యలు తీసుకుందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. అందుకు కారణం బీఆర్ఎస్ పార్టీలో ఉన్న చాలా మంది కీలక నేతలకు కార్పొరేట్ విద్యా సంస్థలు ఉండటమేనంటూ అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కాగా ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు దోపిడీకి పాల్పడుతూ సామాన్యుల నుంచి విద్యను దూరం చేస్తున్న కార్పొరేట్ విద్యాలయాలపై దృష్టి సారించింది. అనుమతులు లేకుండా కొనసాగుతోన్న కార్పొరేట్ కళాశాలలపై చర్యలు చేపట్టడమే కాకుండా ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం కూడా తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం లోక్ సభ ఎన్నికల కోడ్ నడుస్తుండటంతో ఎలక్షన్లు ముగిసిన వెంటనే అసెంబ్లీ సమావేశమై ఫీజుల నియంత్రణపై ప్రత్యేక చట్టం తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు విధివిధానాలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు కూడా ఇచ్చినట్టు సమాచారం. మరోవైపు పరీక్షలు పూర్తయి సెలవులు కూడా రావటం కొన్ని స్కూళ్లు, కాలేజీల్లో అడ్మిషన్లు కూడా ప్రారంభమవటంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు పూర్తయి చట్టం చేసి అది అమల్లోకి వచ్చే సరికి అడ్మిషన్లు పూర్తయిపోయి తరగతులు కూడా ప్రారభమవుతాయంటూ వాపోతున్నారు.

# కవిత బెయిల్ పరీక్ష

బెయిల్ పిటిషన్ పై గురువారం కోర్టులో వాదనలు జరిగాయి. కుమారుడి పరీక్షలు ఉన్నాయని ఎమ్మెల్సీ కవిత బెయిల్ అడగడం మానవతా కోణంలోకి రాదని ఈడీ తమ వాదన వినిపించింది. కవిత కుమారుడిని చూసుకునేందుకు కుటుంబంలో చాలామంది ఉన్నారని ఈడీ పేర్కొంది.కవితకు బెయిల్ ఇస్తే సాక్షులను, ఆధారాలను ప్రభావితం చేస్తారని ఈడి వాదించింది. కవిత బెయిల్ పై బయటకు వస్తే దర్యాప్తు పైన ప్రభావం పడుతుందని ఈడి అధికారులు చెబుతున్నారు. అసలు ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో మొత్తం ప్లాన్ చేసింది కవితే నని, కవిత దే మాస్టర్ మైండ్ అని ఈడి కోర్టులో పేర్కొంది. కవితకు వ్యతిరేకంగా ఆధారాలు ఉన్నాయని ఈడీ స్పష్టం చేసింది.కవిత తన ఫోన్ డేటా మొత్తం డిలీట్ చేశారని ఈడీ పేర్కొంది. అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదని, కవిత విచారణ సమయంలో తమకు 10 మొబైల్ ఫోన్లను ఇచ్చారని, అయితే అవన్నీ ఫార్మాట్ మొబైల్ చేసిన మొబైల్ ఫోన్లని ఈడి కోర్టుకు వివరించింది. ఈ కేసులో కవితకు నోటీసులు ఇచ్చిన తర్వాత నాలుగు మొబైల్ ఫోన్లను ఫార్మాట్ చేశారని ఈడీ పేర్కొంది. వందల సంఖ్యలో ఈ కేసులో డిజిటల్ డివైజ్లను ధ్వంసం చేశారని వెల్లడించింది. కవిత తనకు సంబంధించి ఎటువంటి వివరాలు ఈడీకి చెప్పొద్దని కేసులో అప్రూవర్ గా మారిన వ్యక్తిని బెదిరించారని, ఇలాంటి సమయంలో కవితకు బెయిల్ ఇస్తే దర్యాప్తును ప్రభావితం చేస్తారని ఈడీ అభిప్రాయపడింది. దీంతో ఇరుపక్షాల వాదన విన్న కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

# ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారు

### జనసేన, బీజేపీతో జత కట్టామని పునరుద్ఘాటించారు.

### ఆ వ్యవస్థకు నేను వ్యతిరేకం కాదు

రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థకు నేను వ్యతిరేకం కాదని కానీ వాళ్లు ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వొద్దని, ప్రజలకు సేవ చేయాలని చంద్రబాబు కోరారు. పింఛన్ల కోసం ఎండలో సచివాలయానికి వెళ్లడం వల్ల ఒకరిద్దరు చనిపోయారని ఇలాంటి ఘటనలు జరగకుండా పింఛన్ల పంపిణీ చేపట్టాలని అన్నారు. 'సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పింఛన్లు ఇచ్చే వీలుంది. మా ప్రభుత్వం వచ్చాక వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తాం. వైసీపీ ఇవ్వలేకపోతే టీడీపీ అధికారంలోకి వచ్చాక రూ.4 వేల చొప్పున పింఛన్ ఇస్తామన్నాం. దీంతో భయపడి బుధవారం వెంటనే డబ్బులు విడుదల చేశారు. ప్రశ్నిస్తే గొడ్డలి చూపి బెదిరిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ ను ముక్కలు చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.' అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.

### సూపర్ సిక్స్ అమలు

టీడీపీ అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని సంపద సృష్టించి పేదలకు పంచుతామని చంద్రబాబు అన్నారు. 'వంద రోజుల్లో గంజాయి, డ్రగ్స్, జే బ్రాండ్ మద్యం ఉండవు. ఇసుక కొరత ఉండదు. విద్యుత్ ఛార్జీలు పెరగవు. రైతు కూలీల కోసం అవసరమైతే ప్రత్యేక కార్పొరేషన్ పెట్టి వారిని ఆదుకుంటాం. టీడీపీ - బీజేపీ - జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పేదలకు రెండు సెంట్ల స్థలం ఇస్తాం. ఇప్పటికే ఇచ్చిన స్థలాల్లో ఇల్లు కట్టిస్తాం. పోలవరం ప్రాజెక్టుకు ఏదైనా ప్రమాదం జరిగితే ఉభయ గోదావరి జిల్లాలు ప్రమాదంలో పడతాయి. ఈ ప్రాజెక్ట్ ద్వారా 3 పంటలకు నీరు ఇవ్వాలనుకున్నాం. కానీ, జగన్ స్వార్థం, అవినీతికి ప్రాజెక్ట్ బలైపోయింది. టీడీపీ హయాంలో దళితులకు భూములు ఇస్తే వైసీపీ హయాంలో వారికి ద్రోహం చేశారు. ఎస్సీలకు ఎంత ఖర్చు చేశారో చెప్పాలి. ఎస్సీలపై 6 వేలకు పైగా కేసులు పెట్టారు. ఎస్సీ వ్యక్తిని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుకు జగన్ మద్దతుగా ఉన్నారు. మే 13న సైకిల్, కమలం, గాజు గ్లాసు గుర్తులకు ఓటేసి జగన్ ను ఇంటికి పంపించాలి.' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### అనపర్తి సీటుపై

అటు, పొత్తులో భాగంగా బీజేపీకి కేటాయించిన అనపర్తి అసెంబ్లీ స్థానంపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ సీటు బీజేపీకి కేటాయించినా ఇంకా నిర్ణయం కాలేదని కొవ్వూరు ప్రజాగళం సభలో ఆయన వ్యాఖ్యానించారు. ఈ స్థానానికి నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని తొలుత టీడీపీ అభ్యర్థిగా ప్రకటించారు. అయితే, బీజేపీతో పొత్తు నేపథ్యంలో కమలం పార్టీ శివకృష్ణంరాజును అభ్యర్థిగా నిలబెట్టింది. దీనిపై నల్లమిల్లి తీవ్ర అభ్యంతరం తెలిపారు. అయితే, ఈ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థి పోటీ చేస్తే రాజమహేంద్రవరం పార్లమెంట్ స్థానంలో బీజేపీకి గెలుపు సులభతరం అవుతుందనే వాదన గత కొంతకాలంగా నడుస్తోంది. ఈ క్రమంలో టీడీపీ, బీజేపీ స్థానం మార్పుపై చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

# ఎమ్మెల్యేల కొనుగోలు కేసుకు మూలం ట్యాపింగ్

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు రావు గువ్వల బాలరాజు, రోహిత్ రెడ్డి, రేగా కాంతారావు, బీరం హర్షవర్ధన్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేశారు. వారు బీజేపీ తో సంప్రదింపులు జరుపుతున్నట్లుగా తెలియగానే ప్రణీత్ రావు ప్రభుత్వ పెద్దలకు తెలియచేసినట్లుగా తెలుస్తోంది. ఆ తర్వాత రాధాకిషన్ రావుతో కలిసి స్పెషల్ ఆపరేషన్ కు ప్లాన్ చేశారని భావిస్తున్నారు. నందకుమార్ తో పాటు స్వామిజీని అప్పటి తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ కు పిలిపించారు. అంతకు ముందే ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్ హైకమాండ్ ఈ అంశంపై మాట్లాడింది. బేరాల గురించి మొత్తం తెలిసిపోయిందని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునేందుకు సహకరించాలని సూచించినట్లుగా తెలుస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టిక్కెట్లు ఆఫర్ చేయడంతో వారు అంగీకరించిటన్లుగాతెలుస్తోంది. రోహిత్ రెడ్డికి తెలిసే ఆయన ఫామ్ హౌస్‌లో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు.

ట్రాప్ కెమెరాలను రాధాకిషన్ రావు అండ్ కో ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. చివరికి అనుకున్నట్లుగా ట్రాప్ చేశారు. పట్టుకున్నారు. ఈ కేసు సంచలనం అయింది.ఈ కేసులో ఎమ్మెల్యేలతో బేరాలాడి పట్టుబడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. కేరళకు చెందిన తుషార్ తో పాటు బీజేపీ ముఖ్య నేత బీఎల్ సంతోష్ పేరు కూడా తెరపైకి వచ్చింది. దీంతో వీరిద్దరిని అరెస్టు చేసేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నించారు. ఈ కేసు విచారణకు సీఎం కేసీఆర్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ సిట్ బృందం నోటీసులు ఇవ్వడానికి ప్రత్యేక విమానాల్లో వెళ్లింది. విచారణ సందర్భంగా అధికారులు విమానాల్లో ప్రయాణించడం కామనే అయినా కేవలం నోటీసులు ఇచ్చేందుకు స్పెషల్ ఫ్లైట్ వినియోగించడం తీవ్ర దుమారం రేపుతోంది. ఇక ఆ ప్రత్యేక విమానం బీఆర్ఎస్ నేతకు చెందినదిగా గుర్తించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ప్రత్యేక విమానంలో అధికారులు ఢిల్లీ, కేరళకు వెళ్లారు. బీఎల్ సంతోష్, తుషార్‌కు నోటీసులు ఇవ్వడానికి స్పెషల్ ఫ్లైట్ ను వీరు వినియోగించారు. ఓ కేసు విషయంలో నోటీసులు ఇచ్చేందుకు స్పెషల్ ఫ్లైట్ ఎవరి ఆదేశాల మేరకు వినియోగించారు అనే కోణంలో ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది. ఈ కేసు బయటపడిన తర్వాత చాలా రోజుల పాటు ఆ నలుగురు ఎమ్మెల్యేలు కేసీఆర్ వెంటనే ఉన్నారు. ఫామ్ హౌస్ లోనే నెల రోజుల పాటు ఉన్నారు. తర్వాత ఈ కేసును సీబీఐకి అప్పగిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. సీఎంగా ఉన్న కేసీఆర్ దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడించారని. అవి ఎలా లీక్ అయ్యాయో తేలాల్సి ఉందన్నారు. అయితే సీబీఐకి ఈ కేసును అప్పగించడంపై తెలంగాణ సర్కార్ సుప్రీంకోర్టుకు వెళ్లింది. స్టే ఆదేశాలు లేకపోయినప్పటికీ సీబీఐ విచారణ ప్రారంభించలేదు. ఆ పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరగాల్సి ఉంది. తర్వాత జరిగిన ఎన్నికల్లో ఈ ఎమ్మెల్యేల్లో ఒక్కరు కూడా విజయం సాధించలేదు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో సమైక్య రాష్ట్రం నాటి సంక్షోభం

ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోరా.?. కార్మికులు రోడ్డున పడ్డా కనికరించరా.?. బీఆర్ఎస్ హయాంలో నేతన్నలకు చేతి నిండా పని కల్పిస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సమైక్య రాష్ట్రంలో నాటి సంక్షోభం నెలకొంది. గత ప్రభుత్వంలానే నేతన్నలకు చేతి నిండా పని కల్పించాలి. ప్రస్తుతం అందుతున్న అన్ని కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాలి. బతుకమ్మ చీరలు ఆర్డర్లు ఇవ్వడం సహా ఎన్నికల కోడ్ వల్ల ఆపిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి.' అని కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు.

### గతంలో ఇలా

బీఆర్ఎస్ హయాంలో ఇతర రాష్ట్రాల నుంచి సరఫరా అయ్యే రాజీవ్ విద్యా మిషన్, సర్వశిక్షా అభియాన్ కార్యక్రమాల ఆర్డర్లను రాష్ట్రంలోని నేతన్నలకు ఇచ్చి చేతినిండా పని కల్పించాం. సంప్రదాయ వృత్తిని కొనసాగిస్తూనే పోటీని తట్టుకునేలా వారిని తీర్చిదిద్దేందుకు తోడ్పాటు అందించాం. మగ్గాల ఆధునికీకరణ, రుణాల మాఫీ, మార్కెట్ తో అనుసంధానం వంటి ఆల్ రౌండ్ అప్రోచ్ తో ముందుకు సాగింది. ఈ విధానాలతో కార్మికులకు ఊరట లభించింది. చేనేతలకు బతుకమ్మ చీరల ఆర్డర్లతో వారికి చేతినిండా పని దొరికింది. వాటితో పాటు రంజాన్, క్రిస్మస్ వేడుకల్లో ఇచ్చే వస్త్రాల ఆర్డర్లు కూడా ఇవ్వడంతో మరింత ఉపాధి పెరిగింది. గత ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలను భేషజాలకు వెళ్లకుండా కొనసాగించాలి అని లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు.

### కోతుల ఘటనపై ట్వీట్

మరోవైపు, నల్గొండ జిల్లాలోని నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని మంచి నీటి ట్యాంకులో పడి 30 కోతులు మృతి చెందిన ఘటనపై కేటీఆర్ స్పందించారు. తెలంగాణ మున్సిపల్ శాఖలో ఇదో సిగ్గుమాలిన పరిస్థితిగా ఆయన పేర్కొన్నారు. మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచడం, సరిగా నిర్వహించడం ద్వారా ఇలాంటి ఇబ్బందులను తొలగించవచ్చని అన్నారు. కానీ ఈ తరహా చర్యలను అనుసరించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించడం వల్లే ఈ ఘటన చోటు చేసుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారోగ్యం కంటే రాజకీయాలకు ప్రాధాన్యతను ఇవ్వడం వల్లే పాలన అస్తవ్యస్తంగా మారిందని ట్విట్టర్ లో కేటీఆర్ విమర్శించారు.

# గేటు మార్చిన కారు పార్టీ

ఈ మేరకు తెలంగాణ భవన్‌లో కీలక మార్పులు చేస్తున్నారు. ఈ మేరకు బంజారాహిల్స్ లో ఉన్న పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో రాకపోకల ద్వారాన్ని మార్చే పనులు చేపట్టారు. ప్రస్తుతం కార్యాలయానికి ఉన్న వాస్తు దోషం కారణంగానే పరిస్థితులు పార్టీకి కలిసి రావడం లేదని పండితుల సూచనలు చేసినట్లు పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. వాస్తు నిపుణుల సలహాలు సూచనల మేరకు కార్యాలయానికి అవసరమైన మార్పులు చేర్పులు చేస్తున్నట్లు సమాచారం. తెలంగాణ భవన్ తూర్పు అభిముఖంగా ఉండగా ఇప్పటి వరకు వాయువ్య దిశలో ఉన్న గేటు నుంచి రాకపోకలు సాగుతున్నారు. అలా రాకపోకలు సాగించడం మంచిది కాదని పండితులు సూచించినట్లు తెలుస్తోంది.ఈ దోషానికి పరిష్కారంగా ఈశాన్యం వైపు నుంచి రాకపోకలు సాగించాలని పండితుంతులు సూచించటంతో ఈ మేరకు ఇటువైపు వాహనాలు వచ్చి వెళ్లేలా కొత్తగా ర్యాంపును సిద్ధం చేస్తున్నారు. అయితే ఆ దిశలో గేటు ఏర్పాటు చేస్తే వీధి పోటు ఉంటుందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని లక్ష్మీనరసింహ స్వామి చిత్రంతో కూడిన ఫ్లెక్సీని కూడా గేటుకు ఏర్పాటు చేశారు. వీటితో పాటు ప్రాంగణంలో కూడా అవసరమైన మేరకు స్వల్ప మార్పులు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఈశాన్యం వైపు నుంచి రాకపోకలు సాగించడం వెనుక ట్రాఫిక్ సమస్య కూడా ఒక కారణం అని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం వాయువ్యం దిశలో ఉన్న గేటు దగ్గర కాసేపు కూడా వాహనాలు నిలిపే పరిస్థితి లేదు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 వైపు వెళ్లే రహదారి వెంట వాహనాల రద్దీ భారీగా పెరగటంతో తెలంగాణ భవన్‌లోకి వెళ్లేందుకు ట్రాఫిక్ పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని వాస్తు నిపుణుల సూచనల మేరకు తాజా మార్పులు చేపడుతున్నట్లు తెలుస్తోంది.అయితే గతంలో పాత సెక్రటేరియట్, సీఎం క్యాంప్ ఆఫీసుల వాస్తులు సరిగ్గా లేవని పండితులు సూచించగా వాటిని పూర్తిగా పడగొట్టి వాస్తుపరంగా నిర్మించటంతో రెండోసారి అధికారంలోకి వచ్చినట్టుగా బీఆర్ఎస్ వర్గాలు చెప్తుంటాయి. కాగా తనకు కలిసొచ్చే వాస్తు సెంటిమెంట్‌తో ఇప్పుడు తెలంగాణ భవన్‌లోనూ మార్పులు చేస్తే గులాబీ బాస్‌కు, బీఆర్ఎస్ పార్టీకి ఎంత వరకు కలిసొస్తుందో చూడాలి.

# మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం 50వ రోజు

**కోరుట్ల :** లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320 జీ తరుపున నిర్వహిస్తున్న మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో స్థానిక సివిల్ ఆసుపత్రి ఆవరణలో వరుసగా 50 వ రోజు ఉచిత అల్పాహారం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్లబ్ తరపున ప్రతీ రోజు సుమారు 150 మందికి ఆసుపత్రి ఆవరణలో ఉచిత అల్పాహారం అందజేయడం జరుగుతుందని క్లబ్ అధ్యక్షులు లయన్ వనపర్తి చంద్ర మోహన్, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ రోజూ ఉచిత అల్పాహారం అందివ్వడం వల్ల రోజూ ఆసుపత్రికి వచ్చే వారు, అందులో అడ్మిట్ అయినవారు, వారి వెంట ఉండే వారు అందరికి ఉపయోగం పడుతుందని దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఆనంతరం జిల్లా హంగర్ రిలీఫ్ కోర్ టీమ్ మెంబర్ లయన్ ఉషా కిరణ్ ఎలిమిల్ల మాట్లడుతూ ప్రస్తుతం రోజూ ఉదయం అల్పాహారం అందిస్తూ భవిష్యత్తు లో మధ్యాహ్నం భోజనం కూడా అందించే ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.ప్రతి రోజూ కూడా ఎవరైనా దాతలు వారి వారి పుట్టినరోజు కానీ, పెళ్ళి రోజు కానీ ఏదైనా ఇతరత్రా సందర్భాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమంలో తమ వంతు ఆర్థిక సహకారం కేవలం 2,000 రూపాయలు అందించి ఇట్టి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వనపర్తి చంద్ర మోహన్, కుందారపు మహేందర్, ట్రెసరర్ కొండబత్తిని అనంత కృష్ణ ప్రసాద్,ఇల్లెందుల వెంకట కోరారు.

# కుప్పంలో కాంగ్రెస్ కార్యాలయం ధ్వంసం

**కుప్పం** కుప్పం కాంగ్రెస్ లో విబేధాలు భగ్గుమన్నాయి.చిత్తూరు జిల్లా కుప్పం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆవుల గోపిని అధిష్టానం ప్రకటించడంతో పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు కుర్చీలను ధ్వంసం చేసి నిరసన తెలిపారు. ఆవుల గోపి ఇతర పార్టీల కోవర్టు, పార్టీకోసం గత పది సంవత్సరాలుగా సొంత నిధులు ఖర్చు చేసినా అధిష్టానం టికెట్ ఇవ్వలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే టికెట్ ను అమ్మేశారంటూ ఆరోపించారు.

# జగన్ బస్సు యాత్రకు అనూహ్య స్పందన

**తిరుపతి :** జగన్ బస్సుయాత్రకు తిరుపతి జిల్లాలోనూ అనూహ్య స్పందన లభిస్తోంది. వైసీపీ అభిమానులు, కార్యకర్తలు అడుగడుగునా జగన్‌కి బ్రహ్మరథం పడుతున్నారు. కార్యకర్తలకు అభివాదం చేసుకుంటూ జగన్ పర్యటన కొనసాగిస్తున్నారు. ఏర్పేడు దగ్గర పెన్షనర్లు ఎదురుపడటంతో వాళ్లతో ముచ్చటించిన జగన్.. పెన్షన్‌పై ఆరా తీశారు. అనంతరం వాళ్లతో సెల్ఫీ దిగారు సీఎం జగన్. ఈ క్రమంలోనే ఏర్పేడులో ఓ అవ్వను అవ్వా.! పెన్షన్ వచ్చిందా? సచివాలయం దగ్గరకు వెళ్లి తెచ్చుకున్నావా? అంటూ ఆప్యాయంగా పలకరించి.. వివరాలను ఆరా తీశారు సీఎం వైఎస్ జగన్.

# సప్తవర్ణశోభితం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగం

**తిరుపతి** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం పుష్పయాగ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గురువారం ఉదయం 7 నుండి 10 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం కన్నులపండుగగా నిర్వహించారు. 12 రకాల పుష్పాలు, 6 రకాల ఆకులతో స్వామివారికి పుష్పయాగాన్ని నిర్వహించారు. చామంతి, రోజాలు, గన్నేరు, సంపంగి, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, తామర, కలువ, మొగలిరేకులు, మాను సంపంగి పుష్పాలు, తులసి, దవనం, మరవం, బిల్వం, పన్నీరాకు వంటి ఆకులను ఉపయోగించారు. పుష్పయాగానికి 3 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందించారు. తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి పుష్పాలు విరాళంగా అందాయి.

# అసూయ పుట్టిస్తున్న అనసూయ ఫోటోలు



అనసూయ ఏమి చేసినా వైరల్ అవుతూ ఉంటుంది. ఏదైనా మాట్లాడినా లేక ఫోటో ఏదైనా పెట్టినా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతూ ఉంటాయి. ఇప్పుడు ఆమె తాజాగా తన ఫోటోలు అభిమానుల కోసం తన సామాజిక మాధ్యమంలో షేర్ చేశారు, అవి వైరల్ అవుతూ వున్నాయి. అనసూయ సామాజిక మాధ్యమాల్లో ఎటువంటి ఫోటో పెట్టినా వైరల్ అవుతూనే ఉంటుంది. అందులోకి కొంచెం అందంగా, గ్లామర్ గా వుండే ఫోటోలు పెడితే ఇంకా చెప్పనక్కరలేదు, అవి ఇంకా వైరల్ అవుతాయి. కొన్ని రోజుల క్రితం అనసూయ ఒక బ్యూటీ సలోన్ ప్రారంభోత్సవానికి వెళ్లారు. అక్కడ సలోన్ ఓపెన్ చేసినప్పుడు ఫోటోలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ తరువాత అనసూయ తన ఫోటోలు కూడా కొన్ని తన సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. అవి కూడా ఇప్పుడు బాగా వైరల్ అవుతున్నాయి. అలాగే ఈమధ్య ఒక యూట్యూబ్ ఛానెల్ కి ఇంటర్వ్యూ కూడా ఇచ్చిన అనసూయ తన సామాజిక మాధ్యమాల్లో ఎందుకు ఏడుస్తున్న వీడియోస్ పెట్టవలసి వచ్చిందో కూడా వివరణ ఇచ్చారు. అలాగే ఈమధ్యనే ఆమె నటించిన 'రజాకార్' సినిమా విడుదలై పాజిటివ్ రివ్యూస్ తెచ్చుకుంది. అందులో అనసూయ ఒక పాటలో కనిపించడమే కాకుండా, ఆ తరువాత వచ్చిన ఒక గొప్ప సన్నివేశంలో నటించి మెప్పించింది. ఈ సినిమాలో ఆమె పాత్ర నిడివి చాలా చిన్నదే అయినా అనసూయకి పేరు మాత్రం బాగా వచ్చింది. ఇప్పుడు 'పుష్ప 2' సినిమాలో కూడా అనసూయ కనబడబోతోంది. ఇందులో ఒక నెగటివ్ పాత్రలో అనసూయ కనపడుతుంది. 'పుష్ప' మొదటి భాగంలో అనసూయ పాత్ర కన్నా, రెండో పార్టులో ఇంకా ఎక్కువ ఉంటుంది అని అంటున్నారు. సుకుమార్ ఈ సినిమాకి దర్శకుడు, అల్లు అర్జున్ కథానాయకుడు. రష్మిక మందన్న కథానాయిక. ఆగస్టు 15న ఈ సినిమా విడుదలవుతోంది. ఏప్రిల్ 8న కథానాయకుడు అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుండి ఒక టీజర్ వస్తుంది అని ఈ చిత్ర నిర్వాహకులు ప్రకటించారు,

ఈ సినిమా కోసం అర్జున్ అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. మరి ఈ టీజర్ లో ఈ సినిమాలో వున్న మిగతా పాత్రలు అంటే అనసూయ, రావు రమేష్, ఫహద్ ఫాజిల్ లను కూడా చూపెడతారా, లేక ఒక్క అల్లు అర్జున్ నే చూపిస్తారా అనేది ఏప్రిల్ 8న తెలుస్తుంది.

# శ్రీదేవి బయోపిక్‌కు అంగీకరించను

## - భర్త బోనీకపూర్ విస్పష్ట ప్రకటన



అతిలోక సుందరి, దివంగత నటి శ్రీదేవి జీవిత కథ ఆధారంగా ఓ చిత్రం రానుందని కొంతకాలంగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే! తాజాగా దీనిపై ఆమె భర్త బోనీ కపూర్ స్పందించారు. ఆయన నిర్మించిన తాజా చిత్రం 'మైదాన్ ' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. తాజా ఇంటర్వ్యూలో శ్రీదేవి బయోపిక్ గురించి మాట్లాడారు. తాను బతికుండగా శ్రీదేవి బయోపిక్ అంగగీకరించనని అన్నారు. ఆమె వ్యక్తిగత జీవితం ప్రపంచానికి తెలియడం ఇష్టం లేదన్నారు. 'శ్రీదేవి నటించిన 'ఇంగ్లీష్ వింగ్లీష్' చిత్రాన్ని మొదట ఐశ్వర్యారాయ్‌తో తీయాలనుకున్నారు. ఐశ్వర్య ఒకప్పటి మిస్ ఇండియా.. ఆమె ఇంగ్లీష్ రాని పాత్రలో నటిస్తే ప్రేక్షకులకు నచ్చదని చెప్పాను. ఆ పాత్రకు శ్రీదేవి కచ్చితంగా సరిపోతుందని చెప్పడంతో దర్శకనిర్మాతలు అంగీకరించారు. ఆ చిత్రంలో ఇంగ్లీషు రాని గృహిణి పాత్రలో శ్రీదేవి జీవించింది. సినిమా ఎంతటి విజయం అందుకుందో తెలిసిందే! నా భార్య చాలా ప్రైవేట్ పర్సన్. ఆమె వ్యక్తిగత విషయాలను బయటకు చెప్పడానికి ఇష్టపడేది కాదు. జీవితమంతా అలానే ఉంది. ఇప్పుడు ఆ పర్సనల్ విషయాలు బయటకు చెప్పడానికి నేను అంగీకరించను. నేను బతికి ఉన్నంతవరకు బయోపిక్‌కు అనుమతివ్వను' అని బోనీ కపూర్ స్పష్టం చేశారు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించిన శ్రీదేవి హీరోయిన్ గా అగ్ర హీరోలు అందరితో నటించింది.

తన నటనతో అన్ని భాషల్లోని సినీ ప్రియులను అలరించి ఇండస్ట్రీలో తనకంటూ కొన్ని పేజీని లిఖించుకొంది. ఈ అగ్ర కథానాయిక జీవితంలో చోటుచేసుకున్న కొన్ని ఆసక్తికర విషయాలపై ప్రముఖ పరిశోధకుడు, రచయిత ధీరజ్, శ్రీదేవి బయోగ్రఫీని రచించనున్నారు. 'ది లైఫ్ ఆఫ్ ఎ లెజెండ్' పేరుతో ఇది రానుంది. దీనికోసం శ్రీదేవి కుటుంబ సభ్యుల అనుమతి తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

# నేడు విడుదలవుతున్న ఫ్యామిలీ స్టార్

టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ మృణాళ్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు సభ్యులు ఈ సినిమాకు యు/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేశారు. ఇక రన్‌టైం విషయానికి వస్తే.. ఈ మూవీ 150 నిమిషాలు ఉన్నట్లు చిత్రయూనిట్ వెల్లడించారు. ఈ విషయాన్ని తెలుపుతూ.. 150 నిమిషాల సంపూర్ణ వినోదాన్ని అందించడానికి 'ఫ్యామిలీ స్టార్' రేపు మీ ముందుకు వస్తున్నాడు. అంటూ మేకర్స్ రాసుకోచ్చారు. మరోవైపు ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ కూడా స్టార్ట్ అయినట్లు ప్రకటించింది. ఇక ఈ సినిమాలో రష్మిక మందన్న అతిథి పాత్రలో నటించగా, దివ్యాంశ కౌశిక్ ఒక ముఖ్యమైన పాత్రను పోషించింది. దిల్ రాజు ఈ చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మిస్తున్నారు.




# నిఖిల్ తాజా చిత్రం 'స్వయంభూ'

## నభానటేశ్ స్టిల్ విడుదల




టాలీవుడ్ యువ కథానాయకుడు నిఖిల్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'స్వయంభూ'. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా.. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో సంయుక్తా మేనన్ కథనాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ కోసం సంయుక్తా మేనన్ హార్స్ రైడింగ్ కూడా నేర్చుకుంటుంది. అయితే తాజాగా ఈ సినిమా సెట్‌లోకి మరో స్టార్ హీరోయిన్ ఎంట్రీ ఇచ్చింది. ఇప్పటికే నభా నటేష్ ఈ సినిమాలో నటిస్తున్నట్లు వార్తలు వచ్చిన విషయం తేలిసిందే.ఇక తాజాగా నభా నటేష్ 'స్వయంభూ' సెట్స్‌లోకి ఎంట్రీ ఇచ్చినట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా నభా సెట్స్‌లోకి అడుగుపెట్టిన వీడియోను ఎక్స్ వేదికగా పంచుకున్నారు. కన్నడ నటి నభానటేష్ (ఔజీశిరజీ ఔజీబి।బర) 'నన్ను దోచుకుందువటే' చిత్రంతో టాలీవుడ్‌కు పరిచయమయ్యారు. రామ్‌పోతినేని హీరోగా నటించిన 'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో విజయాన్ని అందుకున్నారు. 'సోలో బ్రతుకే సో బెటర్', 'డిస్కో రాజా', వంటి చిత్రాల్లో నటించిన ఆమె దాదాపు మూడేళ్లుగా సినిమాలకు దూరంగా ఉన్నారు. ఇటీవల టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'స్వయంభూ'చిత్రంలో మరో నాయికగా నభా నటేష్ పేరుని ఖరారు చేశారని వార్తలొచ్చాయి. ఆ వార్తలు నిజమేనంటూ తాజాగా సినిమాలో ఆమె లుక్‌కి సంబంధించిన వీడియోను విడుదల చేసిన చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. యుద్ధ నేపథ్య కథాంశంతో రూపొందుతోన్న ఈ యాక్షన్ డ్రామాలో నిఖిల్ ఓ యోధుడి పాత్రలో కనువిందు చేయనున్నారు. ఇందుకోసం ఆయన మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీ తదితర విద్యల్లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. ఠాగూర్ మధు సమర్పణలో భువన్, శ్రీకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతమందిస్తుండగా.. మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీకి మనోజ్ పరమహంస సినిమాటోగ్రాఫర్. స్వయంభు చిత్రానికి కేజీఎఫ్ ఫేం రవి బస్రూర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# కరువు కోరల్లో కరీంనగరం






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉమ్మడి కరీంనగర్ జిల్లా చాలా ఏళ్ల తర్వాత మళ్లీ కరువుతో అల్లాడుతోంది. భూగర్భ జలాలు అడుగంటాయి. సాగునీటి కాలువలు నీరు లేక బోసిపోతున్నాయి. పంట చేలు నీరందక నెర్రెలుబారాయి. పంటలు ఎండుతున్నాయి. కళ్ల ముందే ఎండుతున్న పంటలను చూసి రైతులు కన్నీటిపర్యంతం అవుతున్నారు. పంటను కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. సాగునీటి కోసం భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. కొందరు బావుల్లో పూడిక తీస్తుండగా, మరికొందరు ట్యాంకర్లతో చివరి దశలో ఉన్న పంటలకు నీళ్లు అందిస్తున్నారు. ఇక నీటిని అందిచే అవకాశం లేని రైతులు చేలల్లో పశువులను మేపుతున్నారు. కడుపు మండి కొందరు రైతులు పంటకు నిప్పు పెడుతున్నారు.

### పదివేల ఎకరాల్లో పంట నష్టం..

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈ యాసంగిలో సాగు చేసిన వరిలో ఇప్పటికే సుమారు 10 వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. సిరిసిల్ల, మానకొండూర్, కరీంనగర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో పంట నష్టం తీవ్రంగా ఉంది. ఎండిన పంటలకు రైతులకు ఎకరాకు రూ.20 వేల పరిహారం ఇవ్వాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేకుంటే రైతులకు ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ నేతల పర్యటనలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటి సాగునీరు అందక పొలాలు ఎండిపోతుండడంతో బీఆర్ఎస్ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల కష్టాలు తెలుసుకునేందుకు నిత్యం గ్రామాల్లో పర్యటిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం సారంపల్లిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఇటీవల పర్యటించారు. పంటలను పరిశీలించారు. కళ్లముందే ఎండుతున్న పంటను కాపాడుకోలేక దుఃఖంలో ఉన్న రైతులను ఓదార్చారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజూరాబాద్ నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ నాయకులు పంటలను పరిశీలించి రైతులను ఓదారుస్తున్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు మండు వేసవిలోనూ చెరువులు మత్తడి దూకాయని, కాంగ్రెస్ తెచ్చిన కరువుతో రైతులు ఇబ్బంది పడుతన్నారని ఆరోపిస్తున్నారు.

### నేడు కేసీఆర్ పర్యటన..

సాగునీరు అందక పంటలు ఎండుతుండడంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రైతులను పరామర్శిస్తున్నారు. ఇప్పటికే మూడు జిల్లాల్లో పర్యటించి నీరందక ఎండిపోయిన పంటలను పరిశీలించారు. బాధిత రైతులను ఓదార్చారు. వచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువని ఆరోపించారు. ఇక క్షేత్ర పర్యటనలో భాగంగా గులాబీ బాస్ నేడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించనున్నారు. సాగునీరు అందక పంటలు ఎండిన రైతుల పంటలను పరిశీలించి ఓదార్చనున్నారు. కరీంనగర్, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో ఎండిన పంటలను కేసీఆర్ పరిశీలించనున్నారు. రైతులతో మాట్లాడి వారి కష్టాలను తెలుసుకుంటారు.

### 6న రాష్ట్రవ్యాప్త నిరసన..

ఇక రాష్ట్రంలో కరువు పరిస్థితిపై తెలంగాణ వ్యాప్తంగా ఏప్రిల్ 6న నిరసన తెలపాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఈమేరకు దీక్షలు చేయాలని నిర్ణయించారు. కరువుతోపాటు, పంటలకు రూ.500 బోనస్, కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ఈ నిరసన చేపట్టనున్నట్లు గులాబీ నేతలు తెలిపారు.

# బీఆర్ఎస్ నేతలు సిగ్గుపడాలి..

- గత పదేళ్లుగా రుణమాఫీ చేయలేదు
- గతంలో అన్ని రంగాల్లో అవినీతి రాజ్యం ఏలింది
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** గతంలో అన్ని రంగాల్లో అవినీతి రాజ్యం ఏలింది అని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గతంలో చేసిన తప్పులను రిదిద్దుకుంటూ ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుంది తెలిపారు. వర్షాలు సరిగ్గా లేకపోవడం వల్ల ప్రాజెక్ట్ లలో నీళ్లు లేవు.. నాగార్జున సాగర్ లో గేట్లు ఎత్తిన నీళ్ళు రాని పరిస్థితి నెలకొంది.. ఈనాడు మంచి నీళ్లను ప్రక్క రాష్ట్రాల నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పాడింది. సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు.. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుంది అని ఆయన చెప్పుకొచ్చారు. మన గారెంటీలను దేశం మొత్తం చూస్తుంది.. కష్టకాలంలో కరువు కాలంలో ఉన్నాం.. పరిపాలన ప్రభుత్వం మీద మీరు ఏ రకమైన అనుమానాలకు తావు లేదు.. పరిపాలనలో ఎప్పుడు కూడా ఛీ అనిపించుకోమని మంత్రి తుమ్మల అన్నారు.బీఆర్ఎస్ నేతలు రుణ మాఫీ మీద మాట్లాడేందుకు సిగ్గు వుండాలి అంటూ మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా రుణ మాఫీ చేయలేకపోయారని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో సాగు నీరు ఎక్కడ ఎండిపోలేదు.. రోజుకి 50 కోట్లు ఖర్చు పెట్టి ఒక్క నిమిషం కూడా కరెంట్ పోకుండా చూస్తున్న ప్రభుత్వం మాది.. పార్లమెంట్ లో ఓట్ల కోసం కొంత మంది విమర్శలు చేస్తున్నారు.. సాగర్ నుంచి పాలేరుకు నీళ్లు తెప్పించాను అని ఆయన చెప్పుకొచ్చారు. చేతకాని పనికిరాని మాటలు ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయి.. ఇప్పటికీ మీ బుద్ది మారలేదు.. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బుద్ధి చెప్పాల్సిన అవసరం వుంది.. ఒక్కటి రెండు సీట్లు కూడా బీఆర్ఎస్ పార్టీకి రావు.. ధాన్యం అమ్ముకున్న వెంటనే మీకు డబ్బులు వచ్చేలా చేస్తున్నాము.. పంట నష్టం భీమా ప్రభుత్వం చెల్లిస్తుంది.. రెండు లక్షల అప్పు ఈ ప్రభుత్వం తీర్చుతుంది.. మంచినీటికి ఇబ్బంది వున్న మాట నిజమే జాగ్రత్తగా వుండాల్సి వుంది.. నీటిని వృదా చేయకుండా పొదుపుగా వాడాలి.. తుక్కుగుడ సభను విజయవంతం చేయాలి అని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

# తెలంగాణలో మండుతున్న ఎండలు

- పలు ప్రాంతాల్లో 42 డిగ్రీల నమోదు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. దీనికితోడు వడగాలుల వీస్తున్నాయి. ప్రజలు యటకు రావాలంటేనే జంకుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు చేరాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఎండలకు తోడు వడగాలులు సైతం వీస్తుండడంతో జనం అల్లాడుతున్నారు. గురువారం అత్యధికంగా నల్గొండ జిల్లాలో నిడమనూరులో 43.5 డిగ్రీలకు ఉష్ణోగ్రత రికార్డయ్యింది. తీక్య తండా (నల్గొండ)లో 43.4, ధరూర్ 43.4, పెబ్బేరు (వనపర్తి) 43.3, నాంప్లలె (నల్గొండ) 43.2, కోరట్‌పల్లి (నిజామాబాద్) 43.1, బుగ్గబావి గూడ (నల్గొండ) 43.1, తిరుమలగిరి (నల్గొండ) 43.1, తెలిదేవరపల్లె (నల్గొండ) 43, వడ్డేపల్లి (జోగులాంబ) 43 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ పేర్కొంది. ఇదిలా ఉండగా.. రాగల మూడురోజుల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. శుక్ర, శనివారాల్లో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో వర్షం అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో ఈదురుగాలులతో వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వివరించింది.

# బెంగాల్ అకృత్యాలను బిజెపి మాత్రమే నిలవరించగలదు


## - కూచ్‌బెహర్‌లో ప్రధాని మోడీ



**కోల్‌కతా (ప్రశ్న న్యూస్):** బెంగాల్‌లో మహిళలపై జరిగే దారుణాలు భారతీయ జనతా పార్టీ మాత్రమే నిలువరించగలదని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిని జైలుకు తరలిస్తామని తేల్చి చెప్పారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ బిజీగా ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లో గల కూచ్ బెహర్‌లో గురువారం నాడు ప్రచారం చేశారు. మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. సందేశ్ ఖాళి ఘటనను ప్రధాని మోదీ ఉదహరించారు. నిందితుడిని కాపాడేందుకు దీదీ ప్రభుత్వం విశ్వ ప్రయత్నం చేసిందని విరుచుకుపడ్డారు. 'ముందుగా మమతా బెనర్జీకి కృతజ్ఞతలు. 2019లో తాను ఇదే గ్రౌండ్‌కు వచ్చాను. ఆ సమయంలో గ్రౌండ్ మధ్యలో మమతా బెనర్జీ నిర్మాణం చేపట్టారు. దీదీ చేసిన పనికి ప్రజలు కచ్చితంగా సమాధానం ఇస్తారు. ఈ రోజు అలా చేయలేదు. మిమ్మల్ని అందరిని కలిసే అవకాశం కలిగింది. ఎలాంటి అడ్డంకులు సృష్టించనందుకు బెంగాల్ ప్రభుత్వానికి ధన్యవాదాలు అని' ప్రధాని మోదీ సెటైర్లు వేశారు. 'దేశానికి 21వ శతాబ్దం కీలకమైంది. దేశం అభివృద్ధి చెందితే పశ్చిమ బెంగాల్ దానంతట అదే డెవలప్ అవుతోంది. పేదరికాన్ని పారదోలుతామని కాంగ్రెస్ పార్టీ ఏళ్ల నుంచి నినాదాలు ఇస్తుంది. గత పదేళ్లలో 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి విముక్తి కలిగించాం. చిత్తశుద్దితో, నిజాయితీతో తమ ప్రభుత్వం పనిచేసింది. బెంగాల్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని భావించాం. రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదు. మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తే బీజేపీకి మంచి పేరు వస్తుందని మమతా బెనర్జీ భావించారు అని' ప్రధాని మోదీ మండిపడ్డారు.

# అమేథీలో స్మృతిపై పోటీకి వాద్రా

## - రంగంలోకి దింపాలని కాంగ్రెస్ యోచన - రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రియాంక భర్త వెల్లడి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** యూపిలోని అమేథీ నుంచి కేంద్రమంత్రి స్మృతి ఇరానీని ఢీకొనేందుకు కాంగ్రెస్ రంగం సిద్ధం చేసింది. ప్రియాంక భర్త వాద్రాను రంగంలోకి దింపాలని యోచిస్తోంది. కాంగ్రెస్ వారసత్వంలో ఇప్పుడు అల్లుడు కూడా దిగబోతున్నాడు. ఈ క్రమంలో రాజకీయాల్లోకి వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా వెల్లడించారు. తాను రాజకీయాల్లోకి రావాలని అమేథి నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారని తెలిపారు. అమేథి ప్రస్తుత ఎంపీ స్మృతీ ఇరానీ వల్ల నియోజకవర్గ ప్రజలు బాగా నిరాశకు గురయ్యారని చెప్పారు. అందుకే గాంధీ కుటుంబ సభ్యుడిని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. స్మృతీ ఇరానీని ఎంపీగా గెలిపించి తప్పు చేశామనే భావన ఇప్పటికే ఈ నియోజకవర్గలో ఉందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అమేథి నియోజకవర్గ ఎంపీగా స్మృతీ ఇరానీ.. ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటు పడలేదని.. కేవలం గాంధీ కుటుంబంపై ఆరోపణలు చేయడానికి, వారిని కించ పరచడం కోసమే ఆమె పని చేశారని రాబర్ట్ వాద్రా వివరించారు.అలాగే స్మృతీ ఇరానీని గెలిపించి తప్పు చేశామని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారని.. అందుకే గాంధీ కుటుంబ సభ్యుడు రావాలని వారు ఆకాంక్షిస్తున్నారన్నారు. రాయబరేలి లేదా అమేథి నుంచి ఎన్నికల బరిలో దిగి.. ఆయా నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. అలాగే వారి భద్రత కోసం పాటు పడతానని చెప్పారు. ఇప్పటికే అమేథి, రాయబరేలి, సుల్తాన్‌పూర్, జగదీష్‌పూర్ ప్రజల కోసం గాంధీ కుటుంబం చాలా పాటుపడిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.మరోవైపు రాయబరేలి లేదా అమేథి నుంచి ప్రియాంకా గాంధీ బరిలో దిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అందుకోసం ఆమె అభ్యర్థిత్వంపై పరిశీలన జరుగుతోన్నట్లు సమాచారం. ఇక అమేథి నుంచి మళ్లీ రాహుల్ గాంధీ పోటీ చేయాలని నియోజకవర్గ పార్టీ శ్రేణులు చాలా బలంగా కోరుకుంటున్నారు. అయితే గత ఎన్నికల్లో అమేథి నుంచి బీజేపీ అభ్యర్థిగా స్మృతీ ఇరానీ బరిలో దిగారు. ఆమె చేతిలో రాహుల్ గాంధీ ఓటమి పాలయ్యారు. మరోవైపు కేరళలోని వాయునాడు నుంచి కూడా రాహుల్ గాంధీ బరిలో దిగారు. దీంతో ఆయన వాయునాడు ఎంపీగా కొనసాగారు. ఇక ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్ర రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించడం ఇదే తొలిసారి కాదు. గతంలో అంటే 2022, జులైలో నాటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, అత్త సోనియా గాంధీని నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీ ల్యాండరింగ్ కేసులో ఈడీ ప్రశ్నించింది. ఆ సమయంలో సైతం తాను రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తానని రాబర్ట్ వాద్రా ప్రకటించిన సంగతి తెలిసిందే.

# రాజ్యసభ సభ్యురాలిగా సోనియా ప్రమాణం

- అభినందించిన ఖర్గే తదిరు నేతలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** రాజ్యసభ సభ్యురాలిగా సోనియా గాంధీ ప్రమాణం చేశారు. ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌కడ ప్రమాణం చేయించారు. ఇన్నాళ్లు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఈ సారి లోక్‌సభ ఎన్నికల పోటీ నుంచి తప్పుకున్నారు. వయసు రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ తరవాత ఆమెని కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎంపిక చేసింది. 77 ఏళ్ల వయసులో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం కష్టమని భావించిన ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. యూపీలోని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభ ఎంపీగా ఐదుసార్లు ప్రాతినిధ్యం వహించారు.

కాంగ్రెస్‌కి ఈ నియోజకవర్గం కంచుకోటలాంటిది. అయితే...ఈ సారి ఇక్కడ ఎవరిని బరిలోకి దింపాలన్న తర్జనభర్జన కొనసాగుతోంది. కాంగ్రెస్‌కి సొంతమైన ఈ నియోజకవర్గంలో ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుదలతో ఉంది బీజేపీ. లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో కాంగ్రెస్‌కి వచ్చిన ఒకే ఒక సీటు రాయ్‌బరేలి మాత్రమే. ఇప్పుడు అది కూడా దక్కకుండా పోతుందేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సోనియా ప్రమాణ స్వీకారంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. ఆమె కొత్త ప్రయాణం సాఫీగా సాగిపోవాలని కోరుకుంటున్నట్టు వెల్లడించారు. పార్టీ పార్లమెంటరీ వ్యవహారాల గురించి ఆమె విలువైన సలహాలు ఇస్తారని విశ్వసిస్తున్నట్టు తెలిపారు. లోక్‌సభ సభ్యురాలిగా దాదాపు 25 ఏళ్ల పాటు సేవలందించినట్టు గుర్తు చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588